Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




http://Epepar.telanganaveena.com | మంగళవారం మే 13 2025 | సంపుటి:2 | సంచి 225 | హైదరాబాద్ | పేజీలు:8 | రూ.3/-




## బీఆర్ఎస్,బీజేపీలు రెండు ఒక్కటే

- ఒకరి స్క్రిప్టు మరొకరు చదువుతారు
- వారికి ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదు
- మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు

**తెలంగాణ వీణ ఖమ్మం**

బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని, లోపాయకారిగా వారి వ్యవహారాలు ఉంటాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఒకరి స్క్రిప్టును మరొకరు చదువుతారని అన్నారు. జిల్లా అభివృద్ధిలో తాము చేపట్టిన కార్యక్రమాల గురించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి -మిగతా 2 లో



# ఖబర్దార్ పాక్.. చీల్చి చెండాడుతాం

## ఉగ్రవాదులను ఉసిగొల్పితే చావుదెబ్బ కొడతాం

ఉగ్రవాదుల మాటున అణు బెదిరింపులను సహించం

- మీతో చర్చలంటూ సాగితే..ఉగ్రవాదం..పివోకే పైనే
- ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించం
- నీళ్లు..రక్తం కలసి ఒకేచోట పారలేవు
- ఉగ్రవాదంతో వాణిజ్యం కలసి సాగలేదు
- ఆపరేషన్ సిందూర్ విజయవంతం
- పాక్‌లో ఉగ్రవాదులను చావుదెబ్బకొట్టాం
- ఉగ్రవాదులకు అండగా నిలిస్తే... ఇలాగే సమాధానం ఇస్తాం
- త్రివిధ దళాలు ఎప్పుడు దాడులకు సిద్ధమే
- మన సైనిక శక్తిని చాటిన దళాలకు సెల్యూట్
- జాతిని ఉద్దేశించి ప్రధాని మోడీ ఉద్వేగ పూరిత ప్రసంగం

**తెలంగాణ వీణ న్యూఢిల్లీ,**

ఆపరేషన్ సింధూర్‌ను తాత్కాలికంగానే పక్కన పెట్టాం..పూర్తిగా ఆపేయలేదని, ఎలాంటి టెర్ర్ అటాక్ జరిగినా ఇక దానిని యుద్ధంగానే పరిగణిస్తామని ప్రధాని మోడీ ఘాటుగా హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ భూభాగంలో టెర్రరిస్ట్ క్యాంపులను ధ్వంసం చేశామని ప్రకటించారు. అలాగే మన సత్తా ఏమిటో -మిగతా 2 లో

## హైడ్రా దూకుడుతో పేదలు ఆగం

- చెప్పినా వినని వారిని సైకో అంటారు
- ఈటెల్ రాజేందర్ హాట్ కామెంట్స్

**తెలంగాణ వీణ హైదరాబాద్,**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రంగా మండిపడ్డారు. హైడ్రాతో ముఖ్యమంత్రి దారుణంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 1965లో అల్వాల్ లో 50 ఏళ్ల క్రితం ఏర్పడ్డ ఓ కాలనీ ఉంది.. ఈ కాలనీకి ఇంటింటికీ నోటీసులు ఇవ్వడమే కాకుండా.. చివరికి గుడులకు కూడా నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు. ఒక తరం త్యాగం చేస్తే.. రెండో -మిగతా 2 లో





## నేడు పాలిసెట్ ప్రవేశ పరీక్ష

నిమీషం ఆలస్యం అయినా అనుమతి లేదు

**తెలంగాణ వీణ హైదరాబాద్,**

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇంజనీరింగ్, వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు మంగళవారం పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్ష కోసం రాష్ట్రవ్యాప్తంగా 276 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ తెలిపారు. పాలిసెట్ - 2025కు రాష్ట్రవ్యాప్తంగా 1,06,716 మంది విద్యార్థులు దరఖాస్తు -మిగతా 2 లో



## నేటినుంచి బీజేపీ తిరంగాయాత్ర

- ఆపరేషన్ సిందూర్ విజయం
- ప్రజల్లోకి సైనిక దళాల సామర్థ్యం

**తెలంగాణ వీణ న్యూఢిల్లీ,**

ఆపరేషన్ సిందూర్ విజయంతో దేశవ్యాప్తంగా తిరంగా యాత్ర చేపట్టాలని బిజెపి నిర్ణయించింది. 11 రోజులపాటు ఇది కొనసాగనుంది. ఈ నెల 13 నుంచి అంటే మంగళవారం నుంచే దీనిని చేపట్టబోతున్నారు. -మిగతా 2 లో



# తెలంగాణలో పెట్టుబడుల వెల్లువ

## ఏడాదిన్నరలో 3లక్షల కోట్ల పెట్టుబడులు



- లక్ష వరకు ఉద్యోగావకాశాల కల్పన
- ఏఐరెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా మారింది
- డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి కొత్తగా రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు,
- ఐటి కంపెనీ ప్రారంభోత్సవంతో సిఎం రేవంత్

**తెలంగాణ వీణ హైరాబాద్,**

తాము అధికారం చేపట్టిన తరవాత తెలంగాణకు 3లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అలాగే ఐటి తదితర రంగాల్లో లక్ష ఉద్యోగాల కల్పనకు అవకాశాలు -మిగతా 2 లో



## నేటినుంచి కాశ్మీర్‌లో తెరచుకోనున్న విద్యాసంస్థలు

- స్కూళ్లు, కాలేజీలు తెరవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

**తెలంగాణ వీణ శ్రీనగర్**

జమ్మూకాశ్మీర్‌లో మంగళవారం నుంచి స్కూళ్లు, కాలేజీలు తెరవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. మే 7న ఆపరేషన్ సిందూర్ చేపట్టగా.. మే 10న కాల్పుల విరమణ ప్రకటించాయి. ప్రస్తుతం భారత్-పాకిస్థాన్ మధ్య ప్రశాంత వాతావరణం నెలకొంది. -మిగతా 2 లో



## పాకిస్థాన్‌ను వణికించిన భారీ భూకంపం..

మూడు రోజుల వ్యవధిలో రెండోసారి

**తెలంగాణ వీణ పాకిస్థాన్**

భారత్ చేపట్టిన ప్రతీకార దాడులతో అల్లాడిపోయిన పొరుగు దేశం పాకిస్థాన్ ను వరుస భూకంపాలు వణికిస్తున్నాయి. శనివారం ఉదయం పాక్‌లో భూ ప్రకంపనలు నమోదైన విషయం తెలిసిందే. మూడు రోజుల వ్యవధిలోనే తాజాగా మరోసారి అక్కడ భూమి కంపించింది.సోమవారం మధ్యాహ్నం 1:26 గంటల సమయంలో భూమి ఒక్కసారిగా కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4.6గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. ఈ భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. -మిగతా 2 లో

## పాక్ మరోమారు కాల్పుల ఉల్లంఘన

కాశ్మీర్‌లో రాత్రి డ్రోన్లతో దాడి...తిప్పికొట్టిన బలగాలు



**తెలంగాణ వీణ న్యూఢిల్లీ**

ఆపరేషన్ సిందూర్ అనంతరం ఇరు దేశాల మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందానికి పాకిస్థాన్ తాజాగా తూట్లు పొడిచింది. సోమవారం రాత్రి జమ్మూ కాశ్మీర్‌లోని సాంబా సెక్టార్‌లోకి పాకిస్థాన్ సైన్యం కాల్పులకు తెగబడింది. -మిగతా 2 లో

## ఇందిరా గాంధీ లాగా పాక్‌ను కట్టడి చేయలేక పోయారు

- పోరాటం కార్యరూపం దాల్చకుండానే కాల్పుల విరమణ
- ఒక్క ట్వీట్‌తో సైన్యాన్నికట్టి పడేస్తే ఎలా: మంత్రి పొన్నం

**తెలంగాణ వీణ సిద్ధిపేట,**

మన సైనికులు చేసిన పోరాటం ఎటువంటి కార్యరూపం దాల్చక ముందే..ఏకపక్షంగా ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించిందని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇక్కడ మీడియాతో -మిగతా 2 లో



# బీఆర్ఎస్,బీజేపీలు రెండు ఒక్కటే

(మొదటి తరువాయి)

ప్రస్తావిస్తూ, బీజేపీ-బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రమైన విమర్శలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని అన్నారు. ఒకరు స్క్రిప్ట్ రాస్తే మరొకరు మాట్లాడతారని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష పాత్ర పోషించడంలో తప్పులేదు. కానీ విమర్శలు చేస్తే వాటికి నిజాయితీ ఉండాలి. ప్రజలు అన్నం తినలేదన్నట్టు- బిల్డప్ ఇవ్వడం తప్ప మరొకటి కాదని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మంత్రి.. సీతారామ ప్రాజెక్టుకు కరెంట్ కూడా ఇవ్వలేని స్థితిలో ఉండే ప్రభుత్వం ప్రజల అవసరాలపై ఎంత చిత్తశుద్ధితో పని చేసిందో చెప్పకనే చెప్పిందని అన్నారు. భూమికి బదులుగా భూమి ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, కానీ తాత్కాలికంగా నగదు రూపంలో సాయం అందిస్తున్నామన్నారు మంత్రి పొంగులేటి. రెండు మూడు రోజుల్లో అందరికీ సాయం అందుతుంది. స్థలాలు పోతున్న వారికి పరిహారం ఇచ్చేలా ఏర్పాట్లు- చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక పరిస్థితి బలహీనంగానే ఉన్నా, సుమారు రూ.680 కోట్లతో 16-17 కిలోమీటర్ల రి-టైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఇప్పటికే 9 కిలోమీటర్ల పనులు మొదలయ్యాయి. రెండు పక్కల డ్రెయిన్, బీటీ- రోడ్ కూడా నిర్మిస్తున్నారు అని అన్నారు. గత ఆగస్టులో మున్నేరు వాగు పరివాహక ప్రాంతాల్లో వేలాది కుటు-ంబాలు వరదల్లో ఇబ్బంది పడ్డాయని, సీఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, నేను, భట్టి విక్రమార్క కలిసి ఐదు ఆరు రోజులు అక్కడే పర్యవేక్షించా మన్నారు. ఈ ప్రభుత్వం, గత ప్రభుత్వాలాగా జీవో ఇవ్వడంలో కాదు.. పనులు మొదలు పెట్టడంలో నిబద్ధత చూపుతోంది అన్నారు. ఇల్లు కోల్పోయిన పేదలకు స్థలాలు, ఇళ్లు అందిస్తాం. ఇరిగేషన్ భూములు ఉన్నవారు వాటిని ఇవ్వాలి. ప్రభుత్వంలో ఉద్యోగులు కూడా మా కుటుంబ సభ్యులేనని అన్నారు. సమస్యలను ఒప్పుకోకుండా ఎదుర్కోవడం సరైన పద్ధతి కాదు అని వ్యాఖ్యానించారు.

# ఖబర్దార్ పాక్... చీల్చి చెండాడుతాం

(మొదటి తరువాయి)

ప్రపంచానికి, ముఖ్యంగా పాకిస్థాన్‌కు చాటామిన అన్నారు. ఈ క్రమంలో సైనిక దళాలకు ఆన సెల్యూట్ చేశారు. పాక్‌తో చర్చలంటూ జరిగితే... టెర్రరిజం, ఆక్రమిత కాశ్మీర్‌పైనే ఉంటుందన్నారు. ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించబోమన్నారు. ఆపరేషన్ సిందూర్ తరవాత ప్రధాని మోడీ సోమవారం రాత్రి జాతిని ఉద్దేశించి ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. టెర్రరిజం, భారత్‌పై దాడులు, అమాయక ప్రజల ఉచకోతలను ప్రధానంగా ప్రస్తావించారు. పలహల్‌గామ్ ఊచకోత వ్యక్తిగతంగా తనను ఎంతగానో కలచివేసిందన్నారు. ప్రజలంతా ఒక్కటిగా ఈ ఘటనపై శాస్తి జరగాలని కోరుకున్నారని, ప్రజల ఆకాంక్షల మేరకు భారత రక్షణ దళాలు వందమంది టెర్రరిస్టులను సమూలంగా సర్వనాశనం÷- చేశాయని అన్నారు. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా మన సైన్యం వారిని దెబ్బతీసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైనికుల పరాక్రమం, సాహసాలకు సెల్యూట్ చెప్పారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ చర్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుద ముట్టిస్తామని స్పష్టం చేశారు. అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే సహించేది లేదని పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించారు. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని ప్రకటించారు. గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని, సంయమనాన్ని చూస్తున్నాం. నిఘా వర్గాల సామర్థం, శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసింది. మన దేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. సైన్యం సాహసం, పరాక్రమాన్ని దేశం చూసింది. భారత రక్షణ దళాలు చూసిన ధైర్య సాహసాలు దేశానికి తలమానికం. పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరి అడిగి మరీ కుటుంబ సభ్యుల ముందు కాల్చి చంపారు. ఈ ఉగ్రదాడితో దేశమంతా నివ్వెరపోయింది. ఉగ్రవాద దాడులపై ప్రతి హృదయం జ్వలించింది. పౌరులు, పార్టీలు అన్నీ ఏకతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడ్డాయి. భారతీయ మహిళల నుదిటిపై సిందూరం తుడిచేసే వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో అదే ఆపరేషన్ సిందూర్. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా భారత్ దెబ్బతీసింది. ఉగ్రవాదుల శిబిరాలపై భారత మిసైళ్లు, డ్రోన్లు కచ్చితమైన లక్ష్యంతో దాడులు నిర్వహించాయి. బహావల్‌పూర్, మురుద్కే లాంటి తీవ్రవాద స్థావరాలపై దాడి చేసి భీతావహ పరిస్థితిని భారత్ సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు ఏం చేస్తుందో భారత్ చెప్పింది. పాక్ గర్వంగా చెప్పుకొనే మిసైళ్లను ధ్వంసం చేశాం. పాకిస్థాన్ విమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితిని భారత్ తీసుకొచ్చింది. భారత్ చర్యలకు బెంబేలెత్తిపోయిన పాకిస్థాన్ కాల్పుల విరమణకు ప్రపంచం మొత్తాన్ని వేడుకుంది. పాక్ డీజీఎంవో కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుంటూ వచ్చారని అన్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాళ్ల బేరానికి వచ్చారని అన్నారు. రెండున్నర దశాబ్దాలుగా పాక్‌లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను ఒక్క దెబ్బతో భారత్ తుడిచిపెట్టింది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్ నుంచి కుట్రలు పన్నుతున్న ఉగ్రతండాలను తుదముట్టించింది. భారత్ దెబ్బకు పాక్ నిరాశనిస్పృహల్లో కూరుకుపోయింది. అచేతనావస్థకు చేరుకుంది. దాడులతో ఏటూ పాలుపోని పాక్.. భారత్‌లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది. పాక్ నుంచి ప్రయోగించిన డ్రోన్లు, మిసైళ్లను భారత్ క్షిపణి రక్షణ వ్యవస్థ సరిహద్దులు దాటకుండానే కూల్చేసింది. పాక్ రక్షణ వ్యవస్థలను భారత క్షిపణులు ఛిన్నాభిన్నం చేశాయి. పాక్ గర్వంగా చెప్పుకునే మిసైళ్లు, రక్షణ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. పాక్ వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లలో భారత్ మిసైళు విధ్వంసం సృష్టించాయి. పాక్ యుద్ధ విమానాలు గాలిలోకి తిరగలేని స్థితిని భారత్ కల్పించంది. ఇందులో భారత స్వయం సమృద్ధికి సంబంధించిన టెక్నాలజీ కూడా ఉందన్నారు. ప్రపంచానికి తాము ఇదే చెప్పదల్చుకున్నామని అన్నారు. ఇకముందు టెర్రరిజంతో బ్లాకమెయిల్ చేస్తే ఊరుకునేది లేదన్నారు. పాక్ కూడా టెర్రిజానన్ని పక్కన పెట్టకుంటే అదే ఓనాడు ఆదేశాన్ని కబళిస్తుందని కూడా హెచ్చరించారు. ఎలాంటి దుస్సాహసానికి పాక్ తెగబడినా భారత్ దళాలు చావు దెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. సర్జికల్ ÷-టస్రైక్స్, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని విస్పష్టంగా చెప్పాయి. ఉగ్రవాదంపై భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయి. పాకిస్థాన్ అణు బ్లాక్‌మెయిలింగ్ ఇక సహించేది లేదు. అణుశక్తి, అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే, భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ఉగ్రవాదం ఏ రూపంలో ఎక్కడ ఉన్నా భారత్ తుదముట్టించి తీరుతుందని ప్రధాని మోదీ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు గట్టిగా హెచ్చరికలు పంపారు.

# తెలంగాణలో పెట్టుబడుల వెల్లువ

(మొదటి తరువాయి)

కల్పించామన్నారు. సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ జీసీసీ హబ్‌గా మారిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థను ముఖ్యమంత్రి రేవంత్ ప్రారంభించి మాట్లాడారు. ఏఐరెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించినట్లు చెప్పారు. మరిన్ని ప్రపంచ స్థాయి కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, సంక్షేమం సమతుల్యంగా సాగుతున్నాయని వివరించారు. ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో అందరి సహకారం కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ యాజమాన్యం, ఉద్యోగులు అందరికీ శుభాభినందనలు తెలిపారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధునిక పర్యావరణ వ్యవస్థలను రూపొందించడం గర్వకారణమన్నారు. మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ- దిగ్గజాలు తమ క్యాంపస్‌లను విస్తరిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే.... పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు. డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి కొత్తగా రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు, 1 లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించామని 2025లో దావోస్‌లో తెలంగాణ రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి నంబర్ 1 రాష్ట్రంగా నిలిచిందని చెప్పారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టుబడుల ఆకర్షణలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.


### ఇందిరా గాంధీ లాగా పాక్‌ను
# కట్టడి చేయలేక పోయారు

(మొదటి తరువాయి)

మాట్లాడుతూ.. ముక్తకంఠంతో సైన్యానికి దేశం మొత్తం సంఘీభావం తెలిపినా, కేంద్ర ప్రభుత్వం పోరాటం ఆపివేయడం తీవ్రంగా కలిచివేసింది అన్నారు. ఒక్క ట్విట్టర్ తో దేశ సార్వభౌమత్వాన్ని ప్రశ్నార్థకంగా ప్రధాని మోడీ మిగిల్చారు.. ఇందిరాగాంధీలా దాయాది దేశాన్నీ కట్టడి చెయ్యలేక పోయారు అని సెటైర్లు వేశారు. అనాడు చిన్న చిన్న ఘటనలు జరిగితే.. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ను ప్రశ్నించిన మోడీ.. ఇప్పుడు చేసింది ఏంటని పొన్నం ప్రభాకర్ అడిగారు. అయితే, కేంద్ర ప్రభుత్వం చర్యలకు దేశ ప్రజలు, కాంగ్రెస్ అధిష్టానం అన్ని రకాలుగా మద్దతు ఇస్తామంటే, ట్విట్టర్ పోస్టుకు స్పందించడం అందరిని కలిచి వేసిందన్నారు. ఇక, యుద్ధ విరమణ ఎందుకు జరిగిందో పార్లమెంట్ వేదికగా చర్చలు జరగాలని రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే కోరుతున్నారు.. చర్చలు లేకుండా ఒక ట్విట్టర్ పోస్టుతో యుద్ధ విరమణ ఎందుకు చేయాల్సి వచ్చిందో ప్రధాని మోడీ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక, అసదుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం వాళ్ళు కూడా పాకిస్తాన్ పై చేసే దాడులకు మద్దతిస్తే, విరమణ చేసే పరిస్థితి ఎందుకు వచ్చింది అన్నారు. ఎందుకు పోరాటాన్ని అపారాని దేశ వ్యాప్తంగా చర్చ కొనసాగుతుంది.. ఒక భారతదేశ పౌరుడిగా నేను ప్రధానినీ ప్రశ్నిస్తున్నాను అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

### పాకిస్థాన్‌ను వణికించిన
# భారీ భూకంపం..

(మొదటి తరువాయి)



ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. అంతకుముందు శనివారం తెల్లవారుజామున 01.44 గంటలకు పాకిస్థాన్‌లో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. రిక్టర్ స్కేల్‌పై భూకంపం తీవ్రత 4.0గా నమోదైంది. ఇటీవల పాక్‌లో వరుస భూకంపాలు సంభవిస్తున్నాయి. పాక్ యురేషియన్, ఇండియన్ టెక్టోనిక్ ప్లేట్లు కలిసే ప్రదేశంలో ఉంది. దాంతో తరచుగా అక్కడ భూకంపాలు వస్తుంటాయి. బలూచిస్తాన్, ఖైబర్ పఖ్తున్వా, గిల్గిట్-బాల్టిస్థాన్ తదితర ప్రాంతాలు యురేషియన్ ప్లేట్ దక్షిణ అంచున ఉండడం వల్ల భూకంపాల బారినపడుతున్నాయి.

# హైడ్రా దూకుడుతో పేదలు ఆగం

(మొదటి తరువాయి)

తరం ఇల్లు కట్టుకుంది.. మూడో తరం చదువుకుంటోంది అని గుర్తు చేశారు. బాలాజీ నగర్, అరుందతి నగర్ లో ఇలా ఉంది పరిస్థితి.. ఇక, ప్రజల జీవనంలో మంచి మార్పు వస్తదని ముఖ్యమంత్రిని చేస్తే.. నేను ఎవరు చెప్పినా వినను.. నాకు నేను నిర్ణయం తీసుకుంటానంటున్నాడు.. హైడ్రా పేరుతో పక్కా ఇల్లు కూలగొట్టుడే.. అడ్డమొచ్చిన వాళ్లను బుల్డోజర్లతో తొక్కవలసిందే అన్నట్లుగా రేవంత్ రెడ్డి స్టేట్ మెంట్ ఇస్తున్నాడని ఎంపీ ఈటల అన్నారు. ఇంటెలిజన్స్ వ్యవస్థ అయినా ఇక్కడి ప్రజల పరిస్థితి చెప్తుంటరు కదా.. అయినా సీఎం రేవంత్ ఎందుకు వినడం లేదని బీజేపీ ఎంపీ ఈటల ప్రశ్నించారు. ఎవరు చెప్పినా వినని వారిని నాయకుడు అనరు.. సైకో అంటారని విమర్శించారు. ఇక, ప్రజలు కంటి మీద కునుకు లేకుండా బాధపడుతూ.. ఆత్మహత్య చేసుకుంటుంటే.. నవ్వే వాళ్లను సైకో అంటారు.. కోర్టుల్లో అడ్వకేట్లు వాదిస్తరు.. అంతిమ న్యాయనిర్ణేత జడ్జిది ఉంటది.. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ కర్తవ్యం ఆ పార్టీకి ఉంటది.. ఆయా పార్టీల ఎజెండా ఆయా పార్టీలకు ఉంటది.. కానీ, అంతిమంగా న్యాయ నిర్ణేతలు ప్రజలే ఉంటారు అని ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు.

### నేడు పాలిసెట్
# ప్రవేశ పరీక్ష

(మొదటి తరువాయి)

చేసుకున్నట్లు- పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పాలిసెట్ పరీక్ష జరుగుతుందని, విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి ఒక గంట ముందుగానే అంటే ఉదయం 10 గంటలకే అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష ప్రారంభం అయిన తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్షా కేంద్రంల్లోకి అనుమతించమని స్పష్టం చేశారు. పాలిసెట్‌కు హాజరయ్యే విద్యార్థులలో హాల్ టికెట్‌పై ఫోటో ప్రింట్ కానివారు ఒక పాస్‌పోర్టు సైజు ఫోటో, ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులు తమ వెంట పెన్సిల్, ఏరైజర్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ తప్పక తీసుకొని రావాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్ కానీ, ఏ ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులు కానీ అనుమతించబడవని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ డిప్లొమా చేయాలనుకునే వారు గణితం 60 మార్కులు, భౌతిక శాస్త్రం 30 మార్కులు, రసాయన శాస్త్రం 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుందని, వ్యవసాయం, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా చేయాలనుకునే వారు అదనంగా జీవశాస్త్రంలో మరో 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుందని తెలిపారు. ఆన్సర్ షీట్ లోని రెండు వైపుల వివరాలను పూర్తి చేసి సంతకం చేయవలసి ఉంటుంది. ఇక పరీక్ష కేంద్రాన్ని గుర్తించడానికి విద్యార్థులు ఈ సూచనలను అనుసరించాలి. అందులో మొదటగా ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ల ద్వారా గూగుల్ ప్లే స్టోర్ నుండి యాప్ ను డౌన్లోడ్ అండ్ ఇన్‌స్టాల్ చేసి, పరీక్షా కేంద్రం లోకేషన్, సెంటర్ తెలుసుకోవచ్చని అన్నారు.

# నేటినుంచి బీజేపీ తిరంగాయాత్ర

(మొదటి తరువాయి)

పాకిస్థాన్ ఉగ్రమూకల పీచమణిచేందుకు భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడంతో బిజెపి ఈ కీలక నిర్ణయం తీసుకుంది. దేశ వ్యాప్తంగా తిరంగా యాత్ర పేరిట 11 రోజుల పాటు గ్రామగ్రామాన యాత్ర చేపట్టనుంది. మే 13న ప్రారంభం కానున్న ఈ తిరంగా యాత్ర ఈ నెల 23వరకు కొనసాగనుంది. ప్రధాని మోదీ నాయకత్వ పటిమ, సాయుధ దళాల పరాక్రమాన్ని ప్రజలకు వివరించేలా ఈ యాత్రా ప్రచారం కొనసాగనుంది. తిరంగా యాత్ర నిర్వహణపై చర్చించేందుకు కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో పాటు పలువురు పార్టీ అగ్రనేతలు ఆదివారం సమావేశమయ్యారు. తాజాగా సోమవారం కూడా తరుణ్ చుగ్, వినోద్ తావ్డే, దుశ్యంత్ గౌతమ్‌లతో సమావేశమైన నడ్డా తుది కసరత్తు పూర్తి చేశారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాదుల స్థావరాలపై భారత సైన్యం విజయవంతంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం నేపథ్యంలో చేపట్టబోయే ఈ ప్రచారంలో సమాజంలోని పలువురు ప్రముఖులతో పాటు ప్రజలను సమీకరించనున్నట్లు భాజపా నేతలు తెలిపారు. ఈ యాత్రలో పలువురు కేంద్రమంత్రులు, భాజపా నేతలు, కార్యకర్తలు పాల్గొననున్నారు. అయితే ప్రధానంగా సైనిక బలగాల సామర్థ్యాన్ని ప్రజలకు వివరించడంతో పాటు, పాక్ దుర్నీతిని ఎండగట్టేలా యాత్ర సాగనుంది.

# నేటినుంచి కాశ్మీర్‌లో తెరచుకోనున్న విద్యాసంస్థలు

(మొదటి తరువాయి)

ఈ నేపథ్యంలో జమ్మూలోని అన్ని సరిహద్దు జిల్లాలు, అలాగే కాశ్మీర్ డివిజన్లలోని పాఠశాలలు మరియు కళాశాలలను రేపటి నుంచి తిరిగి తెరవాలని ప్రభుత్వం నిర్ణయించింది. పహల్గామ్ ఉగ్ర దాడిలో 26 మంది భారతీయులు చనిపోయారు. పదుల కొద్దీ గాయపడ్డారు. ఈ ఘటన తర్వాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఉగ్ర స్థావరాలు లక్ష్యంగా భారత్ దాడులకు తెగబడింది. ఈ దాడులతో పాకిస్థాన్ తీవ్ర పరిణామాలను చవిచూసింది. భారీగా నష్టపోయింది. మొత్తానికి మే 10న ఇరు దేశాలు కాల్పుల విరమణ ప్రకటించాయి.

### పాక్ మరోమారు
# కాల్పుల ఉల్లంఘన

(మొదటి తరువాయి)

సాంబాతోపాటు కథువా, ఆర్ఎస్ పుర, ఉదంపూర్ తదితర ప్రాంతాల్లో డ్రోన్లుతో పాకిస్థాన్ దాడికి దిగింది. వీటిని భారత్ సైన్యం తిప్పికొట్టంది. మరోవైపు ఆపరేషన్ సిందూర్ అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగం కొన్ని నిమిషాలకే పాక్ ఈ తరహా చర్యలకు దిగింది. ఇక పాకిస్థాన్‌తో సరిహద్దులుగా ఉన్న పంజాబ్ జిల్లాలతోపాటు- రాజస్థాన్‌లోని పలు జిల్లాల్లో బ్లాక్ అవుట్ విధించారు. ఇంకో వైపు భారత్, పాకిస్థాన్‌లకు చెందిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్ సోమవారం నిర్వహించిన కీలక భేటీ-లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సరిహద్దుల్లో కాల్పులు, కవ్వింపులు ఉండరాదని నిర్ణయించారు. అలాగే ఇరువైపుల నుంచి ఒక్క బుల్లెట్ కూడా పేలకూడదని చర్చల్లో ప్రస్తావించారు. ఇరువైపుల నుంచి కవ్వింపు చర్యలు ఉండకూడదని నిర్ణయం తీసుకున్నారు. సరిహద్దుల నుంచి బలగాలు తగ్గించాలని స్పష్టం చేసుకున్నారు. అలాగే బలగాల తగ్గింపునకు తగిన చర్యలు తీసుకోవాలని వారు నిర్ణయించారు. ఈ డీజీఎంవో నిర్ణయాలు తీసుకున్న కొన్ని గంటలకే పాకిస్థాన్ తన తెంపరితనాన్ని కాల్పుల విరమణ ఉల్లఘించడం ద్వారా చాటుకొంది.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811




# పక్కింటి వ్యక్తిని కొట్టి చంపిన దంపతులు అరెస్ట్..!




**తెలంగాణ వీణ న్యూఢిల్లీ**
గేమింగ్ పార్లర్ నుంచి వస్తున్న శబ్దాలు తమకు ఇబ్బందిగా ఉన్నాయని అన్నందుకు పక్కింటి వ్యక్తిని దంపతులు, వారి మైనర్ కుమారుడు కొట్టిచంపారు. అనంతరం ముగ్గురు పరారయ్యారు. దేశ రాజధాని ఢిల్లీ లో గత నెల 29న ఈ ఘటన చోటుచేసుకోగా.. నిందితులను తాజాగా పట్టుకున్నారు. ఢిల్లీ పోలీస్ అధికారులు సోమవారం ఈ విషయాన్ని వెల్లడించారు.వివరాల్లోకి వెళ్తే.. ఫైసల్ హుస్సేన్ అనే 54 ఏళ్ల వ్యక్తి ఢిల్లీలోని ద్వారక ఏరియాలో గేమింగ్ పార్లర్ నిర్వహిస్తున్నాడు. దాని నుంచి రోజూ పెద్దగా శబ్దాలు వస్తుండటంతో పక్కింటి వ్యక్తి మౌలానా హసన్, అతడి కుమారుడు అభ్యంతరం వ్యక్తంచేశారు. దాంతో ఆగ్రహానికి లోనైన ఫైసల్ హసన్, అతని భార్య రుక్సానా ఖాటూన్, వారి మైనర్ కుమారుడు.. హుస్సేన్‌పైన, అతడి కుమారుడిపైన దాడికి పాల్పడ్డారు. కర్రలు, ఇనుప రాడ్లతో విచక్షణారహితంగా కొట్టారు. ముగ్గురూ అపస్మారక స్థితిలోకి వెళ్లగానే నిందితులు పారిపోయారు. అనంతరం స్థానికులు బాధితులను ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ హుస్సేన్ కుమారుడు ప్రాణాలు కోల్పోయాడు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు పరారీలో ఉన్న నిందితుల కోసం ముమ్మరంగా గాలించారు. చివరికి సాకేత్ ఏరియాలో వారిని అదుపులోకి తీసుకున్నారు.

# గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సిఎం రేవంత్ భేటీ

## ఆర్టీ కమిషన్ల నియామకం..అందాల పోటీలపై వివరణ



**తెలంగాణ వీణ హైదరాబాద్**
గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. సోమవారం రాజ్ భవన్ లో గవర్నర్ ను కలిసిన ఆయన రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల గురించి వివరించారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అయినట్లు- తెలుస్తోంది.దీంతో పాటు- ఆర్టీఐ ఫైళ్ల క్లియరెన్స్ పై గవర్నర్ తో చర్చించిన సీఎం.. మిస్ వరల్డ్ 2025 వేడుకలకు ఆహ్వానించినట్లు- సమాచారం. దేశ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల మధ్య హైదరాబాద్ లో మిస్ వరల్డ్ వేడుకలు జరుగుతున్న క్రమంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీలో సీఎం రేవంత్ తో పాటు మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు. ఇదిలా ఉండగా .. శనివారం సాయంత్రం గచ్చిబౌలీ స్టేడియంలో మిస్ వరల్డ్ 2025 72వ ఎడిషన్ అందాల పోటీల కోలాహలం మొదలయ్యింది. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం ఆథిత్యం వహిస్తుండగా.. మే 10 నుంచి 31 వరకు హైదరాబాద్ వేదికగా జరగనున్న ఈ వేడుకను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ పోటీల్లో 120 పైగా దేశాల అందగత్తెలు, ప్రతినిధులు పాల్గొన్నారు.






# పాకిస్థాన్‌ను నమ్మి మోసపోవద్దు..

## భారత్‌కు బలూచ్ పరోక్ష హెచ్చరిక



**తెలంగాణ వీణ న్యూఢిల్లీ**
పహల్గాం ఉగ్రదాడి కి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టి పాకిస్థాన్ లోని, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ లోని 9 ఉగ్రవాద స్థావరాలపై భారత్ సర్జికల్ స్ట్రైక్స్ చేసింది. ఈ దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు ప్రాణాలు కోల్పోయారు. ఇదే సమయంలో పాకిస్థాన్ సైన్యం నియంత్రణ రేఖ వెంట కవ్వింపులకు పాల్పడటంతో భారత్ తిప్పికొట్టింది. ఈ క్రమంలో కాల్పుల విరమణ కోసం పాకిస్థాన్ చేసిన ప్రతిపాదనకు భారత్ అంగీకారం తెలిపింది.ఈ నేపథ్యంలో బలూచ్ లిబరేషన్ ఆర్మీ స్పందించింది. పాకిస్థాన్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని పరోక్షంగా హెచ్చరించింది. పాకిస్థాన్ ఊసరవెల్లిలా రంగులు మారుస్తుందని వ్యాఖ్యానించింది. పాకిస్థాన్ నుంచి వినిపించే శాంతి, కాల్పుల విరమణ, సోదరభావం ప్రవచనాలు కేవలం మోసమని పేర్కొంది. ఆ దేశంతో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. బలూచ్ లిబరేషన్ ఆర్మీకి విదేశీ మద్దతు ఉందంటూ వస్తున్న విమర్శలను బలూచిస్థాన్ తోసిపుచ్చింది. తాము కీలు బొమ్మలం కాదని, పాకిస్థాన్ ఏంచేసిన చూస్తూ మౌనంగా ఉండబోమని పేర్కొంది. ఈ ప్రాంతానికి సంబంధించి ప్రస్తుత, భవిష్యత్తు సైనిక, రాజకీయ, వ్యూహాత్మక నిర్మాణంలో తమకు సరైన స్థానం ఉందని చెప్పింది. తనను తాను డైనమిక్, నిర్ణయాత్మక పార్టీగా అభివర్ణించుకుంది. పాకిస్థాన్లోని బలూచ్ ప్రావిన్స్‌లో చమురు, బొగ్గు, బంగారం, రాగి, సహజ వాయువు పుష్కలంగా ఉన్నాయని తెలిపింది. అయితే దేశ వ్యవసాయ యోగ్య భూమిలో బలూచ్ వాటా కేవలం 5 శాతం మాత్రమేనని వెల్లడించింది. బలూచ్‌లో కఠినమైన ఎడారి వాతావరణం ఉంటుందని, అందుకే పేదరికం ఎక్కువని బీఎల్ఏ తెలిపింది. ఎడారి ప్రాంతం కావడంతో జనాభా తక్కువగా ఉంటుందని, అందుకే అభివృద్ధికి దూరంగా ఉందని పేర్కొంది. అందుకే బలూచ్‌లో అనిశ్చితి నెలకొని వేర్పాటువాదులు శక్తిమంతమయ్యారని చెప్పింది. ప్రత్యేక దేశం ఏర్పాటు చేయాలని బలూచ్ ప్రజలు దశాబ్దాలుగా పోరాడుతున్నారని తెలిపింది.

# కాల్పుల విరమణ వెనక వాణిజ్య బెదిరింపులు

## -స్వయంగా ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్




**తెలంగాణ వీణ న్యూఢిల్లీ**
భారత్- పాకిస్థాన్ కాల్పుల విరమణకు అంగీకరించాయని, దీనికి తమ యంత్రాంగం మధ్యవర్తిత్వం వహించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో ఆయన మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఉద్రిక్తతలకు తెరదించని పక్షంలో వాణిజ్యం నిలిపేస్తానంటూ ఇరుదేశాలకూ స్పష్టం చేశానని.. ఈ క్రమంలో అవి అంగీకారానికి వచ్చాయని మీడియా సమావేశంలో వెల్లడించారు. వాణిజ్యం అనే అస్త్రాన్ని తాను వాడినట్లుగా ఇతరులెవరూ వాడలేదన్నారు. భారత్- పాక్‌ల మధ్య కాల్పుల విరమణకు మా యంత్రాంగం మధ్యవర్తిత్వం వహించింది. తద్వారా రెండు అణ్వస్త్ర దేశాల మధ్య ప్రమాదకర ఘర్షణకు ముగింపు పలికింది. ఇరుదేశాల నాయకత్వం దృఢంగా, శక్తిమంతంగా ఉంది. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్నారు. ఈ విషయంలో మేం చాలా సాయం చేశాం. వాణిజ్యం విషయంలోనూ అండగా ఉన్నాం. 'మీతో (భారత్, పాక్) వాణిజ్య సంబంధాలు బలోపేతం చేసుకోనున్నాం. ఉద్రిక్తతలకు ముగింపు పలకండి. అలా అయితేనే.. ముందడుగు వేస్తాం. లేకపోతే.. ఎటు-వంటి వాణిజ్యం చేయబోం' అని చెప్పాను. దీంతో ఆ రెండు దేశాలు సానుకూలంగా స్పందించాయని ట్రంప్ తెలిపారు. తాను వాడినట్లు- ఇతరులెవరూ వాణిజ్యాన్ని ఉపయోగించలేదని చెప్పారు. ఇరు దేశాలతో కలిసి కశ్మీర్ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని అంతకుముందు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆయన తన తొలి విడత పాలన సమయంలో కూడా కశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వం వహించడానికి సిద్ధపడ్డారు. నాటి పాక్, భారత్ ప్రధానుల వద్ద దీన్ని ప్రస్తావించారు. కానీ, భారత్ నాడు మూడో పక్షం జోక్యాన్ని సున్నితంగా తిరస్కరించింది. దీంతో ట్రంప్ ఈ విషయంలో పెద్దగా వ్యాఖ్యలు చేయలేదు.

# ద్రోణి ప్రభావంతో తెలంగాణలో వానలు

## హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



**తెలంగాణ వీణ హైదరాబాద్**
ద్రోణి ప్రభావంతో తెలంగాణలో నాలుగు రోజులు వానలు పడుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, భారీ ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగులు వీస్తాయని.. పిడుగులతో కూడిన వానపడే అవకాశం ఉందంటూ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది వాతావరణశాఖ. అలాగే నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురుస్తాయని తెలిపింది. ఇక బుధ, గురువారాల్లో పలు జిల్లాల్లో 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో భారీ ఈదురుగాలులు వీస్తాయని ఐఎండీ హైదరాబాద్ హెచ్చరించింది. ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు- హైదరాబాద్, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే, పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదవుతుందని హెచ్చరించింది.

# యూపిఐ సేవల్లో తీవ్ర అంతరాయం

## వ్యాపారులు, వినియోగదారుల ఆందోళన

**తెలంగాణ వీణ న్యూఢిల్లీ,**
యూపీఐ సేవల్లో సోమవారం మళ్లీ అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలో ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వంటి యాప్‌ల ద్వారా మనీ పంపించుకునేందుకు ప్రయత్నించిన అనేక మంది వినియోగదారులు నిరాశకు గురయ్యారు. ఈ సమస్య వల్ల లావాదేవీలు పూర్తి కాకపోవడంతో పలువురు యూజర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో సోషల్ మీడియా వేదికగా వారి సమస్య గురించి ఫిర్యాదులు చేశారు. ఈ నేపథ్యంలో అందుకు సంబంధించిన మీమ్స్, వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సర్వీస్ డౌన్-టైమ్‌లను ట్రాక్ చేసే డౌన్‌డి-టె-క్టర్ వెబ్‌సైట్ ప్రకారం, దాదాపు 850 మంది ఈ సమస్య గురించి ప్రస్తావించారు. అంతేకాదు, 62 శాతం మంది డబ్బులు బదిలీ చేయడంలో సమస్యలు ఎదుర్కొనగా, 21 శాతం మంది యాప్‌లు సరిగ్గా పని చేయకపోవడంపై ఫిర్యాదు చేశారు. కేవలం 17 శాతం మంది మాత్రమే చెల్లింపుల సమస్యల గురించి పేర్కొన్నారు. ఈ సమస్య కారణంగా యూపీఐ వినియోగదారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. దేశంలో ఆర్థిక లావాదేవీలు ప్రస్తుతం యూపీఐ నుంచి ఎక్కువగా జరుగుతున్నాయి. చిన్న చిన్న దుకాణాల నుంచి పెద్ద షాపింగ్ మాల్స్ వరకు, టీ- స్టాల్స్ నుంచి రెస్టారెంట్ల వరకు అందరూ యూపీఐని వినియోగిస్తున్నారు.

## సంపాదకీయం

# ట్రంప్ నమ్మదగిన అధినేత కాదు !

ప్రపంచంలో ఇప్పటకే రెండు యుద్దాలు కొనసాగుతున్నాయి. వాటిని నివారించే ప్రయత్నంలో టకరంప్ విఫలం అయ్యారు. ఎన్నికల ప్రచారంలోయుద్ద నివరాణకు కృషి చేస్తానని ట్రంప్ చేసిన హామీ విఫలం అయ్యింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్దాన్ని ట్రంప్ అపలేక పోయారు. సరికదా ఉక్రెయిన్‌కు అమెరికా ఆయుధాలను సరఫరా చేసింది. అలాగే పాలస్తీనాపై ఇజ్రాయిల్ విరుచుకు పడుతోంది. అక్కడా ఇజ్రాయిల్‌కు అమెరికా ప్రత్యక్ష మద్దతు కొనసాగుతోంది. ఇజ్రాయల్ కూడా హమాస్ ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా యుద్దంచేస్తోంది. ఈ యుద్దాన్ని కూడా ఆపేందుకు ట్రంప్ ప్రయత్నించలేదు. భారత్ –పాక మధ్య అసలు యుద్దమే మొదలు కాలేదు. కేవలం కాల్పులు మాత్రమే సాగుతున్నాయి. భారత్‌పై ఉగ్రదాడి నేపథ్యంలో ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. వందమంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. అందులో భారత్ కోరుతున్న ఉగ్రవాదులు కూడా ఉన్నారు. కానీ ఎక్కడా జనావాసలు లక్ష్యంగా దాడులకు దిగలేదు. కానీ దీనికి ప్రతిగా పాకిస్థాన్ జనావాసాలు లక్ష్యంగా దాడులకు తెగబడింది. ఈ క్రమంలో భారత్ పాక్ ఎయిర్ బేస్‌లు మొదలు అనేక చోట్ల దాడులు చేయడంతో పాటు, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టింది. కేవలం ప్రతిదాడులకు మాత్రమే భారత్ దిగింది. ఇక్కడ యుద్దం అన్నదే లేదు. మరి డోనాల్డ్ ట్రంప్ ఇరు దేశాల్లో జోక్యం చేసుకుని యుద్ద నివారణకు చర్యలు తీసుకున్నానని ఎలా చెబుతారు. పాక్ ఉగ్రవాదంలో అమెరికా కూడా నష్టపోయింది. ఈ తరుణంలో పాక్‌కు ఐఎంఎఫ్ రుణం ఇప్పించాల్సిన అవసరం ఏముందు. ట్రంప్‌కు ఎందుకు ఇక్కడ జోక్యం చేసుకోవాలని అనిపించిందన్నది ముందుముందు తేలనుంది. ఇకపోతే కాశ్మీర్ గురించి, భారత్ గురించి మాట్లాడే సమయంలో చరిత్ర కూడా తెలియకుండా ట్రంప్ అతితెలివితో వ్యవహరించారు. కాశ్మీర్ సమస్యల వెయ్యేళ్ల నుంచి ఉందని అంటూ తన డొల్లతనాన్ని బయటపెట్టుకున్నారు. నిజానికి కాశ్మీర్ సమస్య పరిష్కరించాలని భారత్ ఏనాడూ ఎవ్వరినీ కోరలేదు. భారత్–పాకిస్తాన్‌తో తమ వాణిజ్యాన్ని మరింత పెంచుకుంటామని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ చెప్పడంలోనే ఈ తతంగం ఉందని అర్థం చేసుకోవచ్చు. తమ జోక్యంతోనే ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ సాధించామంటూ గొప్పలు చెప్పుకున్న ట్రంప్..అమెరికా అసలు లక్ష్యమేంటో ఆదివారం మరో ప్రకటన ద్వారా వెల్లడించారు. వెయ్యేళ్ల కాశ్మీర్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం తాము మధ్యవర్తిత్వం వహిస్తామని చెప్పారు. ఓ దేశ అధ్యక్షుడు మరో దేశ సమస్య గురించి తెలియక పోవడం దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. అదే సమయంలో భారత్, పాక్ దేశాలతో వాణిజ్య అవకాశాలను గణనీయం గా పెంచుకుంటామని అసలు విషయాన్ని నిస్సిగ్గుగా అదే ప్రకటనలో వెల్లడించారు. కేవలం తన వాణిజ్య అవసరాల కోసం పాక్, భారత్‌లను వాడుకుంటానని చెప్పినందున మనం ట్రంప్ వ్యయహారశైలి పైనా అప్రమత్తంగా ఉండాల్సిందే. మధ్యవర్తిత్వం పేరిట జోక్యాన్ని పెంచుకొని అనేక దేశాల మధ్య ఆరని చిచ్చులా ఘర్షణలు రాజేసిన అమెరికా ఇప్పుడు భారత్, పాక్ విషయంలోనూ అదే ప్రయత్నం చేస్తోందని గుర్తించాలి. ట్రంప్ తాజా పోస్టుపై భారత్ ప్రభుత్వం, అమెరికా విదేశాంగ శాఖ కూడా స్పందించలేదు. అయితే 'వెయ్యి సంవత్సరాల' భారత్–పాకిస్తాన్ వివాదం గురించి ట్రంప్ తప్పుగా ప్రస్తావించడం ఇదే మొదటిసారి కాదు. 2019లో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం వహించడానికి సహాయం చేయమని ప్రధాని మోడీ అభ్యర్థించారని ట్రంప్ తెలిపారు. అయితే అప్పట్లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో దీన్ని ఖండించింది. ఇలాంటి వ్యక్తి అమెరికాకు మరోమారు అధ్యక్షుడు అయ్యాక ఇటీవల అనేక గందరగోళ చర్యలు తీసుకున్నారు. దీంతో అమెరికాలో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రదర్శనలు చేశారు. ట్రంప్ తీరును దుయ్యబట్టారు. ఈ క్రమంలో మనం మన జాగ్రత్తల్లో ఉండాల్సిందే. ట్రంప్ చెప్పాడని పాక్‌ను నమ్మితే ప్రమాదమని గుర్తించాల.ఇ పహల్గాంలో భారత మహిళల సిందూరాన్ని నేలరాల్చిన పాక్ ముష్కరుల స్థావరాలపై భారత సైనిక, వైమానిక, రక్షణ దళాలు క్షిపణులతో అగ్నివర్షం కురిపించాయి. ఉగ్రవాదంపై ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరిట జరిపిన మహోగ్ర దాడిలో పాకిస్థాన్‌గడ్డపై ఇష్టారాజ్యంగా నడుపుతున్న ఉగ్రవాద శిక్షణా స్థావరాలు సమూలంగా ధ్వంసం అయ్యాయి. లక్ష్యాలను ఛేదించడంలో,శత్రుస్థావరాలను నేలమట్టం చేయడంలో మన సైనిక దళాల పాటవానికి 'సిందూర్' నిలువుటద్దంగా నిలిచింది. ఒకేసారి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై గురిపెట్టి గట్టిగా చావుదెబ్బ కొట్టడంతో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఇలా గత నాలుగైదు రోజులుగా మన దళాలు చేసిన దాడులతో పాక్ దిమ్మతిరిగి పోయింది. మన సత్తా ఏమిటో తెలిసింది. అలాగే చైనా, అమెరికా ఆయుధాలు ఎలా పేలిపోయాయో చూశాం. ఎఫ్–16లను కూడా మన వాయుసేన కుప్పకూల్చింది.భారత రక్షణ దళాలు మొత్తం తొమ్మిది లక్ష్యాలను ఎంచుకోగా అందులో ఐదు పాక్ భూభాగంలో, మిగిలిన నాలుగు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్నాయి. ఉగ్రదాడులకు పథకాలు వేసే, ఆ దాడులను నిర్దేశించే ప్రదేశాలే లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించినట్టు రక్షణశాఖ వెల్లడించడం విశేషం. అక్కడి ప్రజలకు, ఆస్తులకు నష్టం జరగకుండా మన సైన్యం మానవత్వాన్ని చాటిచెప్పింది. మన లక్ష్యం ఉగ్రవాద మూకల రహస్య స్థావరాలను ధ్వంసం చేయడం మాత్రమే అని ప్రపంచానికి చాటాం. అందుకే భారత వైమానిక దళం ప్రధానంగా లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ సంస్థల స్థావరాలను లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించింది. తమ వాళ్లు 14 మంది భారత్ దాడుల్లో మరణించినట్టు- జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజర్ ప్రకటించడం గమనార్హం. తన భూ భాగాన్ని భారత వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలకు సురక్షిత స్థావరంగా మార్చిన పాక్ భారత్‌పై దాడిచేయబోయి దెబ్బతిన్నది. దీంతో దిక్కుతోచక అమెరికా కాళ్లు పట్టుకుంది. ఇదే అదనుగా ట్రంప్ వేలు పెట్టాడు. ట్రంపం తీరు స్వదేశంలోనే వివాదాస్పందగా ఉంది. ఈ క్రమంలో అతడి సూచనలు పాటించాల్సిన అసవరం లేదు. పాక్‌ను అంతకన్నా నమ్మాల్సిన అవసరం కూడా లేదు.

# యుద్ధమంటే బాలివుడ్ సినిమా కాదు!



**తెలంగాణ వీణ న్యూఢిల్లీ**

భారత్, పాకిస్తాన్‌లు సైనిక చర్యలకు స్వస్తి పలుకుతూ కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో ఎదురవుతున్న విమర్శలపై ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణె తీవ్రంగా స్పందించారు. యుద్ధమంటే బాలివుడ్ సినిమా కాదని వ్యాఖ్యానించారు. కాల్పులు జరుగుతున్నాయంటే సరిహద్దు ప్రాంతాల్లోని ప్రజల్లో తీవ్రమైన భయాందోళనలు రేకెత్తుతాయని అన్నారు. "యుద్ధం మొదలైందంటే చావు, విధ్వంసం చోటు చేసుకుంటాయి. కచ్చితంగా అందుకు మూల్యం చెల్లించాల్సి వుంటుంది." అని అన్నారు. "కాబట్టి యుద్ధమంటే అదేదో బాలివుడ్ సినిమాలో చూపించేలా రొమాంటిక్‌గా వుండదు. ఇది చాలా తీవ్రమైన అంశం. యుద్ధం లేదా హింస అనేది చిట్టచివరిగా చేపట్టాల్సిన అంశం. ముందుగా దౌత్యానికే ప్రాధాన్యత ఇవ్వాలి. తెలివితక్కువ వారి చేష్టలతో ఒకోసారి మనం కూడా యుద్ధాలు చేపట్టాల్సి వస్తూ వుంటుంది. కానీ అదేమీ ఆనందం కలిగించే అంశం కాదు, ఒక సైనికుడిగా ఆదేశిస్తే కచ్చితంగా నేను యుద్ధానికి వెళతా, కానీ అది నా ఫస్ట్ ఎంపికగా వుండదు, దౌత్యానికి నా మొదటి ప్రాధాన్యత, చర్చలతోనే విభేదాలను పరిష్కరించుకోవాలి, అంతేకాని సాయుధ ఘర్షణలకు వెళ్లరాదు." అని నరవణె సూచించారు. అలాగే దాడులు, యుద్ధాల వల్ల పునర్నిర్మాణ వ్యయమే కాకుండా, ధ్వంసమైన సైనిక సామాగ్రిని మళ్లీ సమకూర్చుకునే వ్యయాన్ని కూడా భరించాల్సి వుంటుంది." అని ఆయన వ్యాఖ్యానించారు.

పూనేలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా వజ్రోత్సవాల్లో నరవణె ఆదివారం ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. "యుద్ధం, యుద్ధ విన్యాసాలు ఖరీదైన వ్యవహారం. ఇటువంటి ఘర్షణలు, యుద్ధాలతో కూడిన వాతావరణాన్ని వారాలు, నెలలల తరబడి సుదీర్ఘ కాలం మనం కొనసాగించినట్లైతే %ొ%ఒక్కసారి ఊహించండి, తక్షణమే మనకు ఎంత నష్టం జరుగుతుందో.. యుద్ధం చివరిలో ఒక్కసారిగా మనం పునరావలోకనం చేసుకుంటే ఈ నష్టం ఏ స్థాయిలో వుంటుందో తెలుస్తుంది." అని ఆయన వ్యాఖ్యలు చేశారు. అసలు ఈ కాల్పుల విరమణ మంచిదా, చెడ్డదా అని సమీక్షలు చేపడుతూ చాలామంది ప్రశ్నలు వేస్తున్నారు. కానీ వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని ఆలోచిస్తే, నష్టం మరీ ఎక్కువగా వాటిల్లకుండా ముందుగానే దౌత్య మార్గాన్ని చేపట్టడం తెలివైన వ్యక్తి తీసుకునే నిర్ణయమని అన్నారు. ఇప్పటికే మన దాడుల ద్వారా మన సైనిక సంపత్తి ఎలాంటిదో, మన దాడి సామర్థ్యం ఎలా వుంటుందో పాకిస్తాన్‌కు రుచి చూపించాం, వారి భూభాగంలోని ఉగ్ర స్థావరాలను మట్టుబెట్టాం, వారి గగనతలంలోక చొచ్చుకుపోయి దాడులు చేశామని చెప్పారు. జరిగిన నష్టాన్ని పరిగణనలోకి తీసుకునే వారు కూడా కాళ్ల బేరానికి వచ్చారని, డిజిఎంఒల చర్చలకు సిద్ధమయ్యారని చెప్పారు. యుద్ధాలు చాలా తీవ్రమైన, కోలుకోలేని నష్టాలను కలిగిస్తాయి. వాటి వల్ల కలిగే బాధ వెంటాడుతునే వుంటుంది. సరిహద్దుల్లో కాల్పుల శబ్దాలు మొదలవగానే సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీసే పిల్లల బాధ గురించి ఎవరూ పట్టించుకోరు. పిల్లలను కోల్పోయిన కుటుంబాలకు, వున్న ప్రాంతాల నుండి కొత్త ప్రాంతాలకు వలస వెళ్లిపోయే కుటుంబాలకు తరతరాలుగా ఈ బాధ, నొప్పి, ఆవేదన వెంటాడుతునే వుంటాయని ఆర్మీ మాజీ చీఫ్ అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పెరిగిన పిల్లలు 20ఏళ్ల తర్వాత కూడా చాలా దారుణంగా వ్యవహరిస్తుంటారని, అలాంటి వారికి మానసిక చికిత్స కూడా అవసరమవుతుందని అన్నారు.

# అమెరికా–చైనా మధ్య ట్రేడ్ డీల్..

## –90 రోజుల పాటు సుంకాలు తగ్గించేందుకు అంగీకారం




**తెలంగాణ వీణ అమెరికా**

అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య కీలక ట్రేడ్ డీల్ కుదిరింది. ఇరుదేశాలు సుంకాలను భారీగా తగ్గించేందుకు సోమవారం ఓ అంగీకారానికి వచ్చాయి. ఈ ఒప్పందం ప్రకారం.. అమెరికా దిగుమతులపై చైనా సుంకాలను 125 నుంచి 10 శాతానికి తగ్గించింది. మరోవైపు చైనా దిగుమతులపై అమెరికా సుంకాలను 145 నుంచి 30 శాతానికి తగ్గించింది. ఈ తగ్గింపు 90 రోజులు మాత్రమే అమల్లో ఉండేలా ఇరు దేశాలూ ఒప్పందం కుదుర్చుకున్నాయి.

**అమెరికా–చైనా మధ్య టారిఫ్ వార్**

అమెరికా, చైనా మధ్య గత కొన్ని రోజులుగా వాణిజ్య యుద్ధం కొనసాగుతున్న విషయం తెలిసిందే. డ్రాగన్‌పై అధ్యక్షుడు ట్రంప్ సుంకాల మోత మోగించారు. రెండో సారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ట్రంప్ అన్ని దేశాలపై భారీగా సుంకాలు విధించిన విషయం తెలిసిందే. అయితే, చైనా నుంచి దిగుమతయ్యే వస్తువులపై 145 శాతం టారిఫ్‌లు విధించనున్నట్లు ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రకటించారు. గత మార్చి వరకు చైనా వస్తువులపై అమెరికా 10 శాతం సుంకాన్ని విధించింది. ఇటీవల పెంచిన పన్నుతో ఇది 54 శాతానికి చేరుకున్నది. దీనిపై డ్రాగన్ దీటుగా స్పందించింది. ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని నిర్ణయించింది . దీనిపై ఆగ్రహించిన ట్రంప్ టారిఫ్‌ల విషయంలో వెనక్కి తగ్గాలంటూ డ్రాగన్‌కు వార్నింగ్ ఇచ్చారు. మరో 50 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో టారిఫ్‌లు 104 శాతానికి చేరాయి. అయినా చైనా వెనక్కి తగ్గలేదు. అమెరికాపై 84 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించింది. ట్రంప్ హెచ్చరికలను చైనా పెడచెవిన పెట్టడంతో మళ్లీ అదనపు సుంకాల పోటు తప్పలేదు. చైనా నిర్ణయంతో ట్రంప్ మరో 21 శాతం బాదారు. దీంతో చైనాపై ప్రతీకార సుంకాలు 125 శాతానికి చేరింది. టక ఫెంటానిల్ అక్రమ రవాణాలో చైనా పాత్ర ఉందన్న ఆరోపణలకుగాను ప్రత్యేకంగా 20 శాతం సుంకాలు విధించడంతో మొత్తం టారిఫ్‌లు 145 శాతానికి చేరింది. ఇక చైనా సైతం అమెరికాపై 125 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది. తాజాగా రెండు దేశాలు సుంకాలు తగ్గించేందుకు అంగీకారం కుదుర్చుకున్నాయి.

# మారనున్న బ్రిటన్ వీసా రూల్స్..

## భారతీయులపైనే ఎక్కువ ప్రభావం..!

**తెలంగాణ వీణ న్యూఢిల్లీ**

బ్రిటన్ ప్రభుత్వం వీసా, వలస చట్టాల్లో మార్పులు తీసుకురావాలని భావిస్తోంది. యూకేలో వలస కార్మికుల సంఖ్యను తగ్గించుకునే దిశగా ఈ మార్పులు చేయాలని యోచిస్తోంది. అదేగనుక జరిగితే యూకేలో పనిచేయాలని, అక్కడ శాశ్వత నివాస హోదా పొందాలని కలలు కనే వలసదారులు, ముఖ్యంగా భారతీయులపై ప్రభావం పడనుంది.వీసా రూల్స్ మార్పులకు సంబంధించి కీర్ స్టార్మర్ ప్రభుత్వం బ్రిటన్ పార్లమెంట్‌లో ఒక శ్వేతపత్రాన్ని ప్రవేశపెట్టనుందని అంతర్జాతీయ మీడియా కథనాలు తెలుపుతున్నాయి. కాగా 2024లో యూకే ప్రభుత్వం విదేశీయులకు 2,10,098 వర్క్ వీసాలను ఇచ్చింది. 2023తో పోల్చుకుంటే వీసాల జారీలో 37 శాతం తగ్గదల ఉంది. వర్క్ వీసాలను పొందిన వారిలో భారతీయులే ముందు వరుసలో ఉన్నారు. 2024లో జూన్‌తో ముగిసే 12 నెలల కాలానికి భారతీయులు 1,16,000 వీసాలు పొంది పని నిమిత్తం యూకే వెళ్లారు. 2023లో ఈ సంఖ్య 1,27,000గా ఉంది. భారతీయులకు ఎక్కువగా వైద్యం, ఐటీ, ఇంజినీరింగ్, విద్య, ఆతిథ్యం, కేటరింగ్, ట్రేడ్ సెక్టార్‌లలో పనిచేసేందుకు వీసాలు లభిస్తున్నాయి. ప్రజల నుంచి వినిపిస్తోన్న ఆందోళన, వలసలకు వ్యతిరేకంగా గళాన్ని




వినిపిస్తోన్న 'రిఫార్మ్ యూకే'కు పెరుగుతున్న ప్రజాదరణ లాంటి అంశాలు వీసా, వలస చట్టాల్లో మార్పులపై స్టార్మర్ ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించేందుకు కారణమవుతున్నాయి. కొత్త నిబంధనలు అమల్లోకి వస్తే ఇమిగ్రేషన్ వ్యవస్థపై ప్రభుత్వ నియంత్రణ బలోపేతం అవుతుందని ప్రధాని మోదీ అన్నారు. తమ దేశానికి అర్థవంతమైన సహకారం అందించేవారికి మాత్రమే దేశంలో ఉండేందుకు అనుమతి ఉంటుందని వ్యాఖ్యానించారు. ఈ ప్రతిపాదిత మార్పుల ప్రకారం స్కిల్డ్ వర్కర్ వీసా దరఖాస్తుదారులు కనీసం యూనివర్సిటీ డిగ్రీ కలిగి ఉండాలి. యూకేకు వచ్చే వ్యక్తులు సరైన అర్హత కలిగిఉన్నారని నిర్ధారించుకోవడం దీని లక్ష్యం. అదేవిధంగా ఆంగ్ల భాషాపరమైన నియమాలను కూడా పటిష్టం చేయనున్నారు. వీసా హోల్డర్‌పై ఆధారపడిన వారు ప్రాథమికస్థాయి ఆంగ్ల భాషా నైపుణ్యాలు కలిగిఉండాలి. పర్మినెంట్ రెసిడెన్సీ రూల్స్ కూడా మారనున్నాయి. అక్కడ స్థిరనివాస హోదా పొందాలనుకునే విదేశీ కార్మికులు 10 సంవత్సరాలు ఆ దేశంలోనే నివసించాల్సి ఉంటుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం అది ఐదు సంవత్సరాలుగా మాత్రమే ఉంది.

## అడవుల్లో ప్లాస్టిక్ వ్యర్థాలతో వన్యప్రాణులకు హాని

**అటవీ అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ శ్రావణి**



**తెలంగాణ వీణ...**
అడవులు, ప్లాంటేషన్ లలో పేరుకుపోయే ప్లాస్టిక్,ఇతర వ్యర్థ పదార్థాలతో పర్యావరణం కాలుష్యం కావడమే కాకుండా వన్య ప్రాణులకు హాని కలుగుతుందని తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ శ్రావణి అన్నారు. అటవీ అభివృద్ధి సంస్థ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం సాయంత్రం జైపూర్ మండలంలోని కాన్కూరు సమీపంలో ఉన్న నీలగిరి ప్లాంటేషన్ లో ఉన్న ప్లాస్టిక్, ఇతర వ్యర్థ పదార్థాలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డివిజనల్ మేనేజర్ మాట్లాడుతూ అటవీ ప్రాంతం మార్గాల మీదుగా వెళ్లేవారు ప్లాస్టిక్ వస్తువులను ఎక్కడపడితే అక్కడ పడేయ వద్దన్నారు. ప్లాంటేషన్లలో మద్యపానం నిషేధమని, కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ప్లాంటేషన్లలో మద్యం సేవించి ఖాళీ సీసాలు,ఇతర ప్లాస్టిక్ పదార్థాలను పడేస్తూ పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నారన్నారు. ఇట్లాంటి చర్యలను నియంత్రించడానికి, పలువురికి అవగాహన కలిగించడానికి అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్లాంటేషన్ లో పేరుకుపోయిన ప్లాస్టిక్ ఇతర వ్యర్థ పదార్థాలు తొలగింపు కార్యక్రమం చేపట్టమన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సంస్థ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్, కాగజ్ నగర్ రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ ఎడ్ల లక్ష్మణ్, బెల్లంపల్లి ప్లాంటేషన్ మేనేజర్ వి సునీత, ఫీల్డ్ సూపర్ వైజర్ లు, వాచర్లు పాల్గొన్నారు ?.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల కాంటాలను పర్యవేక్షించిన చేగుంట తహసీల్దార్ శ్రీకాంత్,



**తెలంగాణ వీణ,చేగుంట**
మెదక్ జిల్లా చేగుంట ధాన్యం కొనుగోలు కేంద్రాల లో వున్న కాంటాలను చేగుంట మండల తహసీల్దార్ శ్రీకాంత్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీకాంత్ మీడియా తో మాట్లాడుతూ, చేగుంట మండలం 19 ఐకేపీ , 6 పి,ఎ,సి,ఎస్ ,1 ఎఫ్, పి, ఓ మొత్తం 26 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు సుమారు 25 వెయ్యిల క్వింటాళ్ల సన్న ధాన్యం, సుమారు 1 లక్ష క్వింటాల్లా దొడ్డు ధాన్యం మొత్తం 1.25 క్వింటాల్ల వరి ధాన్యం మెదక్ లిజిల్లాలోనే అత్యధికంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 3300 రైతుల నుండి సేకరించిడం జరిగింది. సుమారు 2600 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో సదరు నగదును జమచేయడం జరిగింది, మిగిలిన రైతుల ఖాతాలోకి త్వరలో నగదు బదిలీ చేస్తం.అలాగే పిట్ల తండా , రుక్మాపూర్, చేగుంట గ్రామాలలో ధాన్యం సేకరణ పూర్తి చేసి, అట్టి కొనుగోలు కేంద్రాలను మూసివేయడం జరిగింది. ఈ పర్యవేక్షణ లో తహసీల్దార్ శ్రీకాంత్, డిప్యూటీ తహసీల్దార్ స్వప్న, మండల గిర్ధవరు జయభారత్ రెడ్డి ,పీపీసీ ల ఇంచార్జీలు, పి,ఎ,సి,ఎస్,ల సీఈఓ లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సిరిపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షున్ని అమర్శించిన ఎమ్మెల్యే

**తెలంగాణ వీణ,నకిరేకల్ ...**
రామన్నపేట మండలం సిరిపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి నర్సింహారెడ్డి గారు అనారోగ్యంతో బాధపడుతు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుడంగా వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్న. వారి ఆయురారోగ్యాలు క్షేమంగా ఉండాలని కోరుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారితో పాటు పలువురు రాజకీయ నాయకులు పరామర్శించారు

## ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో రౌండ్ టేబుల్ సమావేశం..




**తెలంగాణ వీణ/ఓయూ:**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మానవత్వమా?? మావోయిస్టు మారణకాండనా?? అనే అంశంపై వివిధ యూనివర్సిటీల విద్యార్థి నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వివిధ యూనివర్సిటీల నుంచి వచ్చిన విద్యార్థి నాయకులు ఈ అంశంపై తమ తమ అభిప్రాయాలను పంచుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏబీవీపీ తెలంగాణ ప్రాంత ప్రముఖ్ డా. మాసాడి బాబురావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో హింసకు తావుండకూడదనే ఉద్దేశంతో భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తూ నిర్వహిస్తున్న "ఆపరేషన్ కగార్"ను ఆపాలంటూ ప్రస్తుత ముఖ్యమంత్రి అలాగే ప్రతిపక్ష నాయకుడు అయినటువంటి మాజీ ముఖ్యమంత్రి కోరడం శోచనీయాంశం అని అన్నారు. అభివృద్ధికి ఆటంకాలు అయినటువంటి నక్సల్ మరియు మావోయిస్టులపై ఎందుకు ఉక్కు పిలికిలి బిగించరాదో చెప్పాలని ప్రశ్నించారు. నక్సలైట్ల యొక్క చరిత్రను తెలియజేస్తూ వారు ముఖ్యంగా వారి యొక్క రక్త దాహాన్ని తీర్చుకోవడం కోసం సామాన్య ప్రజలను వర్గ శత్రువులుగా భావిస్తూ వారి రక్తాన్ని కళ్ళజూడడమే వారి ఉద్దేశం అంటూ వర్గ శత్రువు యొక్క రక్తాన్ని కళ్ళ చూడని వాడు నక్సలైటే కాదనేది వారి నమ్మకం అని ఎండగట్టారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు పెట్టుబడిదారులకు వ్యతిరేకమంటూనే సామాన్య కూలీలు ప్రయాణించే కాకతీయ ఎక్స్ప్రెస్ లోని రెండు భోగిలను తగలబెట్టడం, వారి సిద్ధాంతం నచ్చక వారితో దూరంగా ఉన్నవారిని ఇన్ ఫార్మర్ల నేపంతో, అలాగే ఎంతోమంది పోలీసు అధికారులను పొట్టన పెట్టుకోవడం, ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడినటువంటి నాయకులను హత్యాగావించటం మావోయిస్టు, నక్సల్స్ మరణకాండకు ప్రతిరూపం అన్నారు. ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగినప్పటికీ నోరు మెదపని కొందరు కుహనా మేధావులు సెల్ఫ్ మేడ్ ఇంటలెక్చువల్ చలామణి అవుతున్న అర్బన్ నక్సలైట్లు, పౌర సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు అంటూ నేడు కేంద్ర ప్రభుత్వం "ఆపరేషన్ కగార్"ను ఆపాలంటూ శాంతి చర్చలు జరపాలంటూ బహిరంగ సమావేశాల్లో మాట్లాడడం అంటే రాజ్యాంగాని కించపరచడమే అంటూ ఆరోపించారు. నక్సల్స్ గా పనిచేసి జనజీవన స్రవంతిలో కలిసి నేడు ప్రజాసేవకులుగా ఎందరో ఎమ్మెల్యే, ఎంపీ, మినిస్టర్ లుగా పని చేస్తున్నారు అని అన్నారు. ఇంటలెక్టువల్స్ ముసుగులో ప్రభుత్వ జీతాలు, పెన్షన్లు తీసుకుంటూనే ప్రభుత్వంపైన తిరుగుబాటు చేసే నక్సల్స్కు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు.విద్యాబుద్ధులు నేర్పాల్సిన విద్యాకమిషన్లోని ఉన్నతాధికారులు కూడా




నక్సలైట్ల మద్దతుగా మాట్లాడం సోషల్ మీడియాలో పోస్టు పెట్టడం శోచనీయమైన అంశం అన్నారు. ఈలాంటి నరహంతక నక్సలైట్లను ఏరి పారెయ్యడాన్ని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ స్వాగతిస్తుంది అని అన్నారు. "ఆపరేషన్ కగార్"ను కొనసాగించాలని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వేదికపై గ్రేటర్ హైదరాబాద్ ప్రముఖ టి.రామకృష్ణ , రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు, జాతీయ కార్యవర్గ సభ్యులు మరియు స్టేట్ ఆల్ యూనివర్సిటీస్ కన్వీనర్ జీవన్, ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షుడు దృహన్ , మరియు కార్యక్రమంలో రాష్ట్ర అధ్యకుడు జానారెడ్డి,గ్రేటర్ హైదరాబాద్ సంఘటన మంత్రి రాజశేఖర్ జాతీయ కార్యవర్గ సభ్యుడు శివ,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అలివేలి రాజు,జాతీయ మీడియా టోలీ మెంబర్ శ్రీహరి, ఆల్ యూనివర్సిటీ కో-కన్వీనర్ కృష్ణ,సతీష్, రాష్ట్రీయ కళామంచ్ కన్వీనర్ మల్లేష్,విద్యానగర్ జిల్లా సంఘటన మంత్రి నిఖిల్, యూనివర్సిటీ నాయకులు తోట శ్రీనివాస్,శంకర్,కోటి, అన్ని విశ్వవిద్యాలయాల అధ్యక్ష కార్యదర్శులు మరియు విశ్వవిద్యాలయాల నాయకులు పాల్గొన్నారు.

## విశ్వ హిందూ మహా సంఘటన దక్షిణాది రాష్ట్రాల ఇంచార్జ్ గా మద్దిశెట్టి.





**విశ్వహిందూ మహా సంఘటన దక్షిణ భారతి ఇన్చార్జిగా మద్దిశెట్టి,సామెల్ నియామకం ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు విశ్వహిందూ మహా సంఘటన జాతీయ అధ్యక్షులు యోగి ఆదిత్యనాథ్ జరిగినది..**

**తెలంగాణ వీణ....**
విశ్వ హిందూ మహాసంఘ్ సంఘటన మహారాష్ట్ర లోని జాతీయ కార్యకాయంలో పీఠాధిపతులు, మాత గురువుల సమక్షంలో ఏక నిర్ణయం ప్రకటించడం జరిగింది.తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సరోజనపురం గ్రామానికి చెందిన మద్దిశెట్టి సామేలు ని ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటక రాష్ట్రాల ఇంచార్జ్ గా నియమించడం జరిగింది. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు మరియు విశ్వ హిందూ మహాసంఘ్ జాతీయ పీఠాధిపతులు యోగి ఆదిత్యనాథ్ సూచనల మేరకు నియామక ప్రక్రియ చేపట్టడం జరిగింది.నుండి తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులుగా, ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటక రాష్ట్ర ఇంచార్జ్ గా మద్దిశెట్టి సామేలు వ్యహరిస్తారని విహెచ్ఎం జాతీయ కోఆర్డినేటర్ మహంత్ ముఖేష్ నాథ్. తెలిపారు.ఈ సందర్భంగా మద్దిశెట్టి సామేలు మాట్లాడుతూ తనకి ఈ అవకాశాన్ని ఇచ్చిన యోగి ఆదిత్యనాథ్ కి, మహంత్ ముఖేష్ నాథ్.కి, లక్ష్మి ఠాకూర్.కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర, పంజాబ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు సంబంధించిన ముఖ్యులు మరియు తెలంగాణ నుండి రాజులపాటి ఐలయ్య, పుట్టబంతి హరిబాబు, పలగాని శ్రీనివాసరావు గౌడ్, బుక్క గంగాధర్ యాదవ్, పర్స సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా కండ్లపల్లి రోడ్డు పూరెల్ల వాడలో భారీ యాక్సిడెంట్

**-కారు బైకన్ను ఢీకొట్టడంతో 18 నెలలు చిన్నారి తో పాటు మరొకరు మృతి**

**తెలంగాణ వీణ,జగిత్యాల జిల్లా**
జగిత్యాల జిల్లా కండ్లపల్లి రోడ్డు పూరెల్ల వాడ రెండు ఎద్దుల గుర్తు వద్ద భారీ యాక్సిడెంట్ ఇద్దరు మృతి చెందారు. కారు, బైక్ రెండు యాక్సిడెంట్ కు గురి కావడంతో వితన్వి 18 నెలలు చిన్నారి తో పాటు మరొకరు మృతిచెందారు.పాదం మల్లేశం అతని



సోదరుడు శేఖర్ కూతురు వితన్వికి(18 నెలలు) తమ ఇంటి నుండి దుకాణానికి పల్సర్ బైక్ బయలుదేరగా అతివేగంగా వచ్చిన కారు బైకన్ను ఢీకొట్టడంతో వారిద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జగిత్యాల డిఎస్పీ రఘుచందర్, పట్టణ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ లు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు, పలువురు రోదిస్తున్నారు

# గొప్ప మార్గ దర్శకులు గౌతమ బుద్ధుడు.





**-మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను.**

**-బుద్ధ పూర్ణిమ సందర్భంగా గౌతమ బుద్ధునికి ఘన నివాళి.**

తెలంగాణ వీణ,ఖమ్మం..

బాధల నుండి విముక్తి మార్గాన్ని కనుగొన్న గొప్ప మార్గదర్శకులు గౌతమ బుద్ధుడని మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులు దాసరి శీను కొనియాడారు. బుద్ధ పూర్ణిమ పురస్కరించుకొని సోమవారం నేలకొండపల్లి మండల కేంద్రంలోని బౌద్ధ స్తూపం వద్ద గౌతమ బుద్ధునికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాసరి శ్రీను మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బుద్ధుడి మార్గం అనుసరించడానికి ప్రధాన కారణం ఆయన ప్రబోధించిన సమానత్వ సూత్రమే నాన్నారు. అందుకే మనుషులను సమాన దుష్టతో చూడాలని హిందూ మతాన్ని తెజించి బౌద్ధ మతాన్ని సేకరించినట్లు అంబేద్కర్ లక్షలాది మందిలో ప్రకటించారని తెలిపారు. ఈ సందర్భంగా మనుషులందరూ సమానులేనని నమ్ముతానని సమానత్వాన్ని సాధించేందుకు ప్రయత్నిస్తానని అంబేద్కర్ ప్రతిజ్ఞ బునినట్లు చెప్పారు. సమానత్వాన్ని సాధించేందుకు గౌతమ బుద్ధుని అంబేద్కర్ అడుగుజాడల్లో అందరూ నడవాల్సిన అవసరం ఉందన్నారు. బౌద్ధ ధర్మం లోని మూడు సిద్ధాంతాలైన ప్రతిజ్ఞ సన్మార్గం కరుణ జీవితం పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ మోటపోతుల బాబురావు, కరాటే వేణు జమ్మి వీరబాబు తురక నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 2569 వ బుద్ధ పౌర్ణమి కి తరలి వచ్చిన బౌద్ధులు.మోక్షనంద బుద్ధవిహార్



తెలంగాణ వీణ,మ్మాపూర్..

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం12/05/2025న తిమ్మాపూర్ లోని మోక్షనంద బుద్ధవిహార్ లో జరిగిన 2569వ బుద్ధ పూర్ణిమ,కార్యక్రమలు ఉదయం 9.30 గంటలకు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో బుద్ధుని విగ్రహం నకు పుష్పాంజలి,ధ్యానం,పతాక ఆవిష్కరణ మరియు దమ్మ ప్రవచనం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ బంతి ధమ్మా రక్షిత గారు బుద్ధ పూర్ణిమ ప్రాముఖ్యతను వివరిస్తూ వైశాఖ పౌర్ణమి మూడు విధాలుగా పవిత్రమైనది తెలిపారు .

1.మహామాయ సిద్ధార్థ గౌతమునకు BCE 563 వైశాఖ పౌర్ణమి రోజున 'జన్మ' నిచ్చింది.

2.సిద్ధార్థుడు 35 ఏళ్ళ తర్వాత ఉరువేల (బుద్ధగయ)లో బోధివృక్షం క్రింద ఈ వైశాఖ పున్నమి రోజునే జ్ఞానోదయం BCE 528 లో పొందెను.జ్ఞానోదయుడైన బుద్ధుడు నాలుగు 'గణ సత్యాల'ను కనుగొన్న గొప్ప దినమిది.

3.భగవాన్ బుద్ధుడు 80 ఏళ్ల వయస్సు వరకూ (45 సం.రాలు) ధమ్మ బోధన చేస్తూ BCE 483 లో కుషీనగరంలో 'మహపరినిర్వాణం' పొందినది కూడా ఈ వైశాఖ పున్నమినాడే..ఈ 'త్రిగుణ పున్నమి' ప్రపంచ బౌద్ధులకు అత్యంత పవిత్రమైన పర్వదినం అని తెలిపారు ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా లీగల్ సర్వీసెస్ జడ్జ్ ఉదయ్ భాస్కర్ రావు ,స్థానిక మండల ఎస్సై.మామిడి రవీందర్ రత్నయ్య ,పబ్బ శంకర్ పోతే సాయిలు , మామిడి రాజేశ్వర్. తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రుని కళ్యాణోత్సవానికి మండల నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని అధ్యక్షుడు శంకరప్ప తెలిపారు



తెలంగాణ వీణ,టేక్మాల్

14-05-2025 నాడు బుధవారం రోజున మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ గారు కళ్యాణము కార్యక్రమంకి హాజరు అవుతున్నారు కావున మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు శంకరప్ప, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ రెడ్డి తెలిపారు

## ఘనంగా నర్సింహావతార ప్రకటిత వేడుకలు



తెలంగాణ వీణ,జహీరాబాద్

జహీరాబాద్ పట్టణం లోని హనుమాన్ మందిరంలో నరసింహావతార ప్రకటిత వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి. స్థానిక హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం లో స్వామి వారికి అభిషేకం జరిపించారు. ఈ సందర్భంగా నృసింహ కీర్తనలు, కృష్ణ కీర్తనలు పాడుతూ భక్తి పూర్వకంగా భజనలు చేశారు. సనాతన ధర్మం లో ఉన్న దశావతారాలలో నృసింహ అవతారం ప్రత్యేకమైనదని, మిగతా అన్ని అవతారాలలో లోక కళ్యాణం కోసం, జగద్రక్ష కోసం భగవంతుడు అవతరిస్తే కేవలం ఒక భక్తుడి కోసమే శ్రీ మహా విష్ణువు నరసింహ అవతారంగా ప్రకటితమయ్యారని హరేకృష్ణ మూమెంట్ ప్రతినిధి డాక్టర్ వినోద్ ప్రభుజీ పేర్కొన్నారు. 'ఇందుగలదండు లేదని సందేహము వలదు చక్రి సర్వోపగతుండు ఎందెందు వెదికిన అందందే గలడు' అని భక్త ప్రహ్లాదుడి కోసం మానవ శరీరం, సింహం తలతో మహావిష్ణువు ప్రకటితమై హిరణ్యక్షుడిని శిక్షించారని వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే నవ నారసింహ క్షేత్రాలు వెలిసాయని ఆయా పుణ్య క్షేత్రాలను దర్శించుకోవడం ద్వారా పునీతులు అవుతారని ఆయన భక్తులకు తెలియజేసారు. ఈ సందర్భంగా మహాప్రసాదాన్ని భక్తులకు అందజేశారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ అభివృద్ధి ఎస్.డి.ఎఫ్ ద్వారా ఐదు లక్షలు మంజూరు....

**ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి.**

తెలంగాణ వీణ,ఆర్మూర్ ..

ఆర్మూర్ పట్టణం మామిడిపల్లి లోని వెంకటేశ్వర కాలనిలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో 32 వ వార్షికోత్సవం లో పాల్గొన్న ఆర్మూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాయి బాబా గౌడ్ ,మామిడిపల్లి మాజి సర్పంచ్ మారుతి రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులు భుపేందర్, చిట్టి రెడ్డి,పురుషోత్తమ్, కిరణ్ పాల్గొని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు ఎస్.డి.ఎఫ్. ద్వారా 5 లక్షల నిధులను మంజూరు చేసిన ప్రొసీడింగ్ కాపీలను ఆలయ వ్యవస్థాపకులు గడ్డం సంజీవ్ రెడ్డి గారికి మరియు గడ్డం శ్యామ్ సుందర్ రెడ్డి గార్లకు అందచేయడం జరిగింది.

## నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం...



తెలంగాణ వీణ...

ఆర్మూర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ రథసారథి పొద్దుటూరి వినయన్న గారి ఆదేశాల మేరకు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ గారి ఆధ్వర్యంలో ఈ రోజు నందిపేట్ పట్టణం లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పేదలను ఎంపిక చేసి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు రాజీవ్ యువ వికాస్ సంక్షేమ పథకాలు అర్హులకు అమలు అయ్యేలా కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని కోరారు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అర్హులైన వారికి ఇందిరమ్మ కమిటీ సభ్యులు లిస్ట్ తయారు చేసి మండల అధికారులకు అందజేయాలని కోరారు నందిపేట్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వం అందించే ప్రతి పథకం అర్హులకు అందేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో దమ్మాయి శ్రీను,ఇసుబ్,జమీల్,తమ్మల్లా గంగాధర్,ఎర్రం లింగం,ప్రభుదాస్,కాంతం చిన్నయ్య,తిమ్మల పోశెట్టి,నడ్కుడా భూమన్న,మన్సూర్ భూమేష్,ఎర్రం పోశెట్టి,కదిర్,అఫ్జల్,మన్నె సాగర్,బర్కి నర్సయ్య,ఫిరోజ్,ఎడ్డిగారి నిఖిల్,పీరాజీ నాగరాజు,సందీప్,మగ్గిడి శ్రీను,బల్గం దశరత్,మేర శ్రీను,కజవాలి,తమ్మల్లా దేవేందర్,గద్దె నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన జువ్వాడి

తెలంగాణ వీణ,జగిత్యాల



ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశం ఏర్పాటు చేసి జయంతిని ఘనంగా జరిగేలా చూస్తామన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగించాలని కొనియాడారు. విగ్రహ దాత చర్లపల్లి అనిల్ దీప్,ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మికుల సంఘం రాష్ట్ర నాయకులు మల్లేశం గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెట్ల చంద్రశేఖర్ గౌడ్, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ గౌడ్, కోరుట్ల ఇన్చార్జ్ ఏపూరి శ్రీనివాస్ గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న మండల అధ్యక్షుడు నేరెళ్ల సుభాష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్క అశోక్ గౌడ్, మేర్గం రాజన్న, నేరెళ్ల సత్యం గౌడ్, గౌడ సంఘ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి,మాజీ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్, వ్యవసాయ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జన శంకర్, కాంగ్రెస్

## వైద్య రంగంలో నర్సుల పాత్ర వెలకట్టలేనిది.

**అవేర్ గ్రూప్ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పూజ్యశ్రీ పి కే ఎస్ మాధవన్ జీ .**

తెలంగాణ వీణ,మహేశ్వరం,





వైద్య రంగంలో నర్సుల పాత్ర వెలకట్టలేనిదని అవేర్ గ్రూప్ చైర్మన్ పూజ్య శ్రీ మాధవన్ జీ అన్నారు. సోమవారం అవేర్ భగవతిపురంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని అవేర్ డైరెక్టర్ జనరల్ రాజ వర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భారీ కేక్ ను కట్ చేసి అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అవేర్ గ్రూప్ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పూజ్యశ్రీ పీకేఎస్ మాధవన్ జీ మాట్లాడుతూ.. ప్రజారోగ్యానికి నర్సులకు విడదీయరాని బంధం ఉందని ఆయన పేర్కొన్నారు. రోగికి అత్యవసర వైద్య సేవలను అందించేందుకు వారు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ రోగులకు సేవలను అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆపదలో ఆదుకునే గుణం నర్సులకు ఉంటుందని వారికి తగిన గుర్తింపుని ఇవ్వడం నేర్చుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. పూర్వకాలంలో మంత్రసాని వ్యవస్థ ఉండేదని కాలక్రమం లో నర్సింగ్ వ్యవస్థ రావడం జరిగిందని ఆయన చెప్పారు. అవేర్ మాధవన్ జీ ఆసుపత్రి ప్రారంభించిన మొదటి మూడు నెలలకే 81 సర్జరీలను నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వచ్చే సంవత్సరం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం లో 500 మంది నర్సులను అవేర్ సంస్థ ఆధ్వర్యంలో వారి సేవలను గుర్తించి సన్మానిస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి నర్సులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ ఇర్షాద్, డైరెక్టర్లు జాఫర్ ,వరుణ్ ,తరుణ్ ,వెంకటరెడ్డి, నాగేశ్వరరావు, మేనేజర్ గణేష్,ఎస్టేట్ మేనేజర్ ఎన్. వెంకన్న నర్సులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజినెస్

## భారీ లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు..


### ఒక్కరోజే రూ.16 లక్షల కోట్లు పెరిగిన ఇన్వెస్టర్ల సంపద



తెలంగాణ వీణ ,బిజినెస్,:
భారత్-పాకిస్థాన్ దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లోకి దూసుకెళ్లాయి. అమెరికా-చైనా ట్రేడ్ టాక్స్ , రష్యా-ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణ చర్చల్లో పురోగతి లాంటి అంతర్జాతీయ అంశాలు మార్కెట్లలో జోష్ పెంచాయి. దాంతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఆకాశమే హద్దుగా పైకి ఎగిశాయి.ఇంట్రాడేలో సెన్సెక్స్ 3 వేలకుపైగా పాయింట్లు లాభపడగా.. నిఫ్టీ 25 వేల మార్కుకు కాస్త దూరంలో నిలిచింది. 2024 డిసెంబర్ 16 తర్వాత బెంచ్ మార్క్ సూచీలు ఈ స్థాయిని అందుకోవడం ఇదే తొలిసారి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.16 లక్షల కోట్ల మేర పెరిగి రూ.432 లక్షల కోట్లకు చేరింది. ఇవాళ్టి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 80,803.80 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం అదే దూకుడు కొనసాగించింది. ఇంట్రాడేలో 3 వేల పాయింట్లకు పైగా లాభంతో 82,495.97 వద్ద గరిష్ఠ స్థాయిని తాకింది. చివరికి 2975.43 పాయింట్ల లాభంతో 82,429.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 916.70 పాయింట్ల లాభంతో 24,924.70 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువగా నిలకడగా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంక్ మినహా మిగిలిన షేర్లు లాభాలు చవిచూశాయి. ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, ఎటర్నల్, టెక్ మహీంద్రా షేర్లు ప్రధానంగా రాణించాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 65 డాలర్లు, బంగారం ఔన్సు 3222 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి. అన్ని రంగాల షేర్లు లాభాల్లోనే ముగిశాయి. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ ఏకంగా 6.70 శాతం మేర లాభపడింది.

## డేటా లేకుండా 364 రోజుల వ్యాలిడిటీతో.. రిలయన్స్ జియో సరికొత్త ప్లాన్స్..!

తెలంగాణ వీణ ,బిజినెస్,:
గత కొద్దిరోజుల కింద ట్రాయ్ అన్ని టెలికాం కంపెనీలను కాలింగ్, ఎస్ఎంఎస్‌తో చౌక రీచార్జ్ ప్లాన్‌ను అందించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ట్రాయ్ ఆదేశాల నేపథ్యంలో కేవలం కాలింగ్, ఎస్ఎంఎస్‌తో రెండు చౌకైన ప్లాన్స్‌ని పరిచయం చేసింది. అ రెండు వాయిస్ ఓన్లీ ప్లాన్స్‌ని జాబితా చేసింది. దాంతో వినియోగదారులు ఒకసారి రీచార్జ్ చేస్తే 365 రోజు దీర్ఘకాలిక వ్యాలిడిటీని పొందనున్నారు. ఈ ప్లాన్ డేటాను ఉపయోగించని యూజర్లకు ప్రయోజనకరంగా ఉంటుంది. జియో ఈ ప్లాన్‌ను కేవలం కాలింగ్, ఎస్ఎంఎస్ ఉపయోగిస్తూ.. డేటా అవసరం లేని యూజర్లను దృష్టిలో పెట్టుకొని తీసుకువచ్చింది. ఈ రెండు ప్లాన్ల విషయానికి వస్తే రూ.458కి 84 రోజుల వ్యాలిడిటీ.. రూ.1958కే 365 రోజులు చెల్లుబాటుతో వస్తుంది. జియో ఈ రెండు ప్లాన్‌లలో వినియోగదారులు చాలా ప్రయోజనాలుంటాయి.



### 84 రోజుల జియో ప్లాన్

జియో కొత్త రూ.458 ప్లాన్ 84 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్‌లో, వినియోగదారులకు అపరిమిత కాలింగ్, 1000 ఉచిత ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి. దాంతో పాటు యూజర్లు జియో సినిమా, జియో టీవీ వంటి యాప్‌లకు కూడా ఉచిత యాక్సెస్ పొందుతారు. ఈ ప్లాన్ ప్రత్యేకంగా కాలింగ్, ఎస్ఎంఎస్‌ని ఉపయోగించే వినియోగదారుల కోసం మాత్రమే తీసుకువచ్చింది. ఈ ప్లాన్‌లో భారతదేశం అంతటా ఏ నెట్‌వర్క్‌లోనైనా అపరిమిత కాల్స్, ఉచిత రోమింగ్ సౌకర్యం ఉంటుంది.

### 365 రోజుల ప్లాన్

జియో కొత్త రూ.1958 ప్రీపెయిడ్ ప్లాన్ 365 రోజుల దీర్ఘకాలిక చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్‌లో వినియోగదారులు భారతదేశం అంతటా ఏ నెట్‌వర్క్‌లోనైనా అపరిమిత కాలింగ్ ప్రయోజనాన్ని పొందుతారు. దాంటో పాటు 3600 ఉచిత ఎస్ఎంఎస్‌లు, ఉచిత జాతీయ రోమింగ్ సౌకర్యం ఉంటుంది. అలాగే, ఈ ప్లాన్‌లో జియో సినిమా, జియో టీవీ వంటి యాప్‌లకు ఉచిత యాక్సెస్ లభిస్తుంది. తద్వారా వినియోగదారులు వినోదం సైతం

## బంగారం దిగివస్తోంది..!

### -రూ.1800 తగ్గుదల




తెలంగాణ వీణ ,బిజినెస్,: న్యూఢిల్లీ
భౌగోళిక ఆందోళనలు, టారిఫ్ ప్రభావాలతో భారీగా పెరిగిన బంగారం ధర తగ్గుముఖం పడుతోంది. ముఖ్యంగా అమెరికా, చైనా మధ్య నెలకొన్న టారిఫ్ యుద్దానికి బ్రేక్ పడటానికి తోడు రష్యా, ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణ సంకేతాలతో సోమవారం పసిడి ధర భారీగా తగ్గింది. న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.1800 తగ్గి రూ.96,880గా పలికింది. 22 క్యారెట్ల పసిడిపై రూ.1650 దిగివచ్చి రూ.88,800గా నమోదయ్యింది. కిలో వెండిపై రూ.1100 పతనమై రూ.97,900గా చోటు చేసుకుంది. ఇటీవలి వరకు అంతర్జాతీయ మార్కెట్‌లో 3400 డాలర్ల ఎగువన ట్రేడయిన ఔన్సు బంగారం ధర తాజాగా 3218 డాలర్లకు దిగొచ్చింది. ప్రస్తుత సానుకూల వాతావరణంలో అతి సమీపంలోనే బంగారం ధర మరింత దిగివచ్చే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## టెస్టు క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన విరాట్ కోహ్లీ..

### సోషల్ మీడియాలో భావోద్వేగ పోస్టు

తెలంగాణ వీణ,క్రీడలు.: హైదరాబాద్
డ్యాషింగ్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ నేపథ్యంలో అతను ఇన్‌స్టా అకౌంట్‌లో ఓ భావోద్వేగపూరిత పోస్టును పెట్టాడు. టెస్టు క్రికెట్‌లో దేశం తరపున అరంగేట్రం చేసి 14 ఏళ్లు అవుతున్నట్లు కోహ్లీ తన పోస్టులో తెలిపాడు. టెస్టు ఫార్మాట్ తనకు ఎంతో నేర్పిందని, తనను పరీక్షించిందని, తతను తీర్చిదిద్దిందని, జీవితానికి కావాల్సిన ఎన్నో పాఠాలు నేర్పినట్లు కోహ్లీ పేర్కొన్నాడు. తెలుపు రంగు దుస్తుల్లో ఆడడం ఎంతో ప్రత్యేకంగా ఉంటుందన్నారు. టెస్టు ఫార్మాట్‌ను వీడడం సులువైన అంశం కాదు అని, కానీ సరైన సమయం అని, ఆ ఫార్మాట్ ఎంతో చేశానని, తనకు కూడా ఎంతో కలిసి వచ్చిందన్నారు. ఊహించినదాని కన్నా ఎక్కువే లాభం జరిగిందన్నాడు.కోహ్లీ 123 టెస్టు



మ్యాచ్‌లు ఆడాడు. 68 మ్యాచ్‌లకు అతను కెప్టెన్‌గా చేశాడు. బ్యాటింగ్ సగటు 46.85తో అతను 9230 రన్స్ చేశాడు. జూన్‌లో ఇంగ్లండ్‌తో అయిదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభంకానున్న నేపథ్యంలో కోహ్లీ తన నిర్ణయాన్ని వెల్లడించారు. గత కొన్ని రోజుల నుంచి కోహ్లీ టెస్టు రిటైర్మెంట్‌పై చర్చ జరుగుతోంది. రోహిత్ తరహాలోనే టెస్టు నుంచి తప్పుకునేందుకు కోహ్లీ సిద్దంగా ఉన్నట్లు వార్తలు వ్యాపించాయి. అయితే తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని కోహ్లీ.. బీసీసీఐకి చెప్పినట్లు కూడా తెలుస్తోంది. వాస్తవానికి టెస్టు ఫార్మాట్‌లో కోహ్లీ పెద్దగా ఫామ్‌లో లేడు. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు సిరీస్ పెర్త్ మ్యాచ్‌లో కోహ్లీ సెంచరీ కొట్టాడు. సుమారు ఏడాది గ్యాప్ తర్వాత అతను ఆ ఇన్నింగ్స్ ఆడాడు. ఓ దశలో టెస్టుల్లో కోహ్లీ యావరేజ్ టాప్‌గా ఉండేది. టాప్ ఫామ్‌లో ఉన్న సమయంలో కోహ్లీ టెస్టు యావరేజ్ 55.10గా ఉంది. కానీ గత 24 నెలల్లో అతను టెస్టు యావరేజ్ 32.56కు పడిపోయింది. అనుభవం దృష్ట్యా.. ఇంగ్లండ్ టూరుకు అవసరం ఉన్నా.. కోహ్లీ తనంతటే తానే తప్పుకుంటున్నట్లు తెలుస్తోంది. టెస్టుల్లో కోహ్లీ 30 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలు చేశాడు.

## టెస్ట్ కెప్టెన్సీ రేసు నుంచి తప్పుకున్న జస్ప్రీత్ బుమ్రా..!


### ఆ ఇద్దరిలో ఒకరికి కెప్టెన్సీ.. మరొకరు వైస్ కెప్టెన్..!



తెలంగాణ వీణ,క్రీడలు.:
టెస్టులకు రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో కొత్త సారథి ఎవరు ? అన్న చర్చ సాగుతున్నది. వచ్చే నెల నుంచి ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో టీమిండియా పాల్గొనున్నది. ఈ పర్యటన కోసం బీసీసీఐ ఈ నెలలోనే జట్టును ఎంపిక చేయాల్సి ఉంది. కొత్త కెప్టెన్ ఎవరనే దానిపై ఇప్పటి వరకు ఓ స్పష్టత రాలేదని తెలుస్తున్నది. కెప్టెన్ రేసులో యువ బ్యాట్స్‌మెన్ శుభ్‌మన్ గిల్, స్టార్ వికెట్ కీపర్ రిషబ్ పంత్, ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా మధ్య విపరీతమైన పోటీ ఉన్నది. అయితే, టెస్ట్ కెప్టెన్సీ రేసు నుంచి బుమ్రా తప్పుకున్నట్టు ఓ మీడియా నివేదిక తెలిపింది.ఇక కెప్టెన్సీ రేసు గిల్-పంత్ మధ్యనే ఉందని పేర్కొంది. టెస్ట్ కెప్టెన్సీ బుమ్రా పేరు సైతం గట్టిగానే వినిపించింది. కానీ, పనిభారం కారణంగా ఐదు మ్యాచుల సుదీర్ఘ టెస్ట్ సిరీస్‌లోని అన్ని మ్యాచులు ఆడుతానని హామీ ఇవ్వలేనని సెలెక్టర్లకు చెప్పాడని ఓ స్పోర్ట్స్ వెబ్‌సైట్ తెలిపింది. ఈ పరిస్థితిలో సెలెక్టర్లు సిరీస్ అంతా నిలకడగా రాణించే ఆటగాడికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పింది. బుమ్రా స్వయంగా కెప్టెన్సీ రేసు నుంచి తప్పుకోవడంతో సెలెక్టర్లు ప్రసుతం శుభ్‌మన్ గిల్, పంత్‌లో ఎవరైనా ఒకరిని కెప్టెన్సీకి ఎంపిక చేయాలని భావిస్తున్నారు. ఇద్దరిలో ఎవరో ఒకరు కెప్టెన్ అయినా.. మరొకరిని వైస్ కెప్టెన్‌గా నియమించే అవకాశం ఉంది. ఇంగ్లాండ్ సిరీస్ కోసం భారత జట్టును ఈ నెల 24లోగా ప్రకటించే అవకాశం ఉంది. రాబోయే ఇంగ్లాండ్ సిరీస్‌కు ముందు టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోవాలని విరాట్ కోహ్లీ భారత క్రికెట్ నియంత్రణ బోర్డు (BCCI) కి చెప్పినట్లుగా 'స్కైస్పోర్ట్స్ న్యూస్' పేర్కొంది. అయితే, దీనిపై బీసీసీఐ ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. అదే సమయంలో బీసీసీఐ వర్గాలు ఈ వార్తలను ఖండించనూ లేదు. జూన్‌లో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్ ప్రారంభానికి ముందే తాను టెస్టుల నుంచి రిటైర్ కావాలని భావిస్తున్నట్లు విరాట్ ఏప్రిల్‌లోనే చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో చెప్పినట్లు తెలిసింది.

## స్పోర్ట్స్

## మళ్లీ ప్రాక్టీస్ మొదలుపెట్టిన గుజరాత్ టైటాన్స్..!




తెలంగాణ వీణ,క్రీడలు.:
భారత్-పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ అవగాహన నేపథ్యంలో గుజరాత్ టైటాన్స్ జట్టు శిక్షణను ప్రారంభించింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత పరిస్థితులు ఉద్రిక్తత మారిన నేపథ్యంలో ఐపీఎల్ పరిపాలన టోర్నీని వారం పాయిటు వాయిదా వేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం పరిస్థితులు సద్దుమణుగుతున్న నేపథ్యంలో టోర్నీ పునః ప్రారంభంపై చర్చలు జరిగాయి. ఈ నెల 16న లక్నో సూపర్ జెయింట్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్‌తో టోర్నీ ప్రారంభం కానున్నంది. ఇక గుజరాత్ జట్టు ఇంకా మూడు మ్యాచులు ఆడాల్సి ఉంది. ఢిల్లీ, ముంబయి, చెన్నైతో కీలక మ్యాచులున్నాయి. ఈ మూడు మ్యాచుల్లోనూ రాణించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలువాలని ఆశిస్తున్నది. గుజరాత్ ఇప్పటి వరకు ఆడిన 11 మ్యాచుల్లో ఎనిమిదింట్లో గెలిచి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. ఈ క్రమంలో అదే ఊపుతో మరోసారి చాంపియన్‌గా నిలువాలని భావిస్తుంది.గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ ఆటగాళ్లకు మూడు గంటలకుపైగా జట్టు ప్రాక్టీస్‌లో పాల్గొన్నట్లు తెలిపింది. సస్పెన్షన్ కారణంగా సీజన్‌లో కొన్ని మ్యాచులకు దూరమైన కగిసో రబాడ మళ్లీ జట్టుతో చేరాడు. రూథర్‌ఫోర్డ్, మహమ్మద్ సిరాజ్, కెప్టెన్ గిల్‌తో కలిసి నెట్స్‌లో తీవ్రంగా ప్రాక్టీస్ చేశాడు. ఇదిలా ఉండగా.. ఈ నెల 8న పంజాబ్ కింగ్స్-ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య మ్యాచ్ అర్ధాంతరంగా ముగిసిన విషయం తెలిసిందే. అయితే, ఈ మ్యాచ్ స్టేటస్‌ని బీసీసీఐ ఇప్పటి వరకు ప్రకటించలేదు. ఇరు జట్లకు ఎలాంటి పాయింట్లు కేటాయించలేదు. మ్యాచ్ తిరిగి ప్రారంభమైతే.. మళ్లీ నిర్వహిస్తారా? లేదంటే చెరో పాయింట్‌ను కేటాయిస్తారా? అన్నది తెలియలేదు. టోర్నీని లక్నో సూపర్ జెయింట్స్-రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్‌తోనే మొదలుపెట్టనున్నట్లు పలు నివేదికలు పేర్కొంటున్నారు.



# బెంజ్ సినిమాలో ప్రియామోహన్

తెలంగాణ వీణ,సినిమా

లోకేశ్ సినిమాటిక్ యూనివర్శ్ నుండి ఇప్పటి వరకు త్రీ మూవీస్ వచ్చాయి. ఖైదీ, విక్రమ్, లియో ఈ మూడింటికీ లోకేశ్ కనగరాజే దర్శకుడు. కథలన్నీ ఆయనవే. కానీ ఫోర్త్ ఇన్‌స్టాల్ మెంట్ మూవీ బెంజ్‌లో కొత్త దర్శకుడికి ఛాన్స్ ఇచ్చాడు లోకీ. రోమియో అండ్ సుల్తాన్ ఫేం బక్కియరాజ్ కన్నన్‌కు బెంజ్‌ను డీల్ చేసే బాధ్యతలు అప్పగించాడు. రాఘవ లారెన్స్ హీరోగా వస్తోన్న ఈ ప్రాజెక్టుకు లోకీ స్టోరీ ఇవ్వడంతో పాటు–.. ప్రజెంటర్‌గా వ్యవహరిస్తున్నాడు. బెంజ్ ఎనౌన్స్ చేసి సిక్స్ మంత్స్ దాటింది. కానీ కూలీ ప్రాజెక్టులో బిజీగా ఉన్న నేపథ్యంలో లోకేష్ కనకరాజ్ బెంజ్ కథకు మెరుగులు దిద్దలేదని తెలుస్తోంది. ఇక ఇప్పుడు అన్నీసెట్ అవడంతో బెంజ్ ను స్టార్ట్ చేసాడు. తాజా అప్డేట్ ప్రకారం నేడు ఈ సినిమాను అధికారకంగా స్టార్ట్ చేసారు. చెన్నై లో షూటింగ్ మొదలు పెట్టారు. బెంజ్‌లో లారెన్స్‌తో పాటు– సీనియర్ హీరో మాధవన్, అలాగే మలయాళ స్టార్ హీరో నివిన్ పౌలీ మెయిన్ లీడ్స్‌గా కనిపించబోతున్నారు. కోలీవుడ్ భామ ప్రియా మోహన్ హీరోయిన్‌గా నటించబోతుంది. బెంజ్ అవుట్ పుట్ మరింత వయెలెంట్‌గా కథ నేపథ్యంలో రానుంది. ఇక ఈ సినిమాకు తమిళ్ నయా మ్యూజిక్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ బాణీలు సమకూరుస్తున్నారు. దీని తర్వాత ఖైదీ2ని పట్టాలెక్కించనున్నాడు లోకీ. మరీ బెంజ్ కోసం రోలక్స్ తరహా రోల్ రీ క్రియేట్ చేశాడో, కొత్త క్యారెక్టర్ డిజైన్ చేశాడో చూడాలి.





# 20 ఏండ్లు పూర్తి చేసుకున్న రవితేజ 'భద్ర'3

తెలంగాణ వీణ,సినిమా

మాస్ మహారాజ రవితేజ నటించిన బ్లాక్ బస్టర్ చిత్రాలలో భద్ర ఒకటి. ఈ చిత్రం విడుదలై నేటికి సరిగ్గా 20 ఏళ్లు పూర్తయింది. 2005 మే 12న విడుదలైన ఈ సినిమా మాస్ మహారాజా రవితేజ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచింది.బోయపాటి శ్రీను ఈ చిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయమవ్వగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. ఈ సినిమాలో రవితేజ సరసన మీరా జాస్మిన్ హీరోయిన్‌గా నటించగా, ప్రకాష్ రాజ్, సునీల్, అర్జున్ బజ్వా వంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషించారు. దేవి శ్రీ ప్రసాద్ అందించిన సంగీతం ఈ సినిమాకు హైలైట్‌గా నిలిచిందని చెప్పవచ్చు. ముఖ్యంగా "తిరుమల వాసా", "ఓ మనసా" వంటి పాటలు అయితే ఇప్పటికీ ప్రేక్షకులను అలరిస్తునే ఉన్నాయి. 'భద్ర' చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేయడమే కాకుండా, రవితేజకు మాస్ ప్రేక్షకుల్లో మరింత గుర్తింపు తెచ్చిపెట్టింది. ఫ్యాక్షన్ నేపథ్యంలో ప్రేమకథను జోడించి బోయపాటి శ్రీను తనదైన శైలిలో ఈ చిత్రాన్ని రూపొందించారు. ఈ సినిమా రవితేజ అభిమానులకు ఎప్పటికీ ఒక ప్రత్యేకమైన చిత్రంగా నిలిచిపోతుంది. అయితే ఈ చిత్రం 20 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 'భద్ర' చిత్ర బృందానికి మరియు రవితేజకు అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. సోషల్ మీడియాలో ఈ సినిమా గురించిన జ్ఞాపకాలు, విశేషాలు వైరల్ అవుతున్నాయి.

# నాగార్జునతో ఛాన్స్ మిస్ చేసుకున్న కాజల్



తెలంగాణ వీణ,సినిమా

టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న నటీమణులలో కాజల్ అగర్వాల్ ఒకరు. ఇప్పటి వరకు ఎన్నో సినిమాలతో, అద్భుతమైన విజయాలు అందుకున్న ఈ ముద్దుగుమ్మ.. కేవలం తెలుగు సినిమాల్లో మాత్రమే కాకుండా ఇతర భాషలోను దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. తన నటన అందంతో ఇండియా వ్యాప్తంగా మంచి క్రేజ్, ఫ్యాన్ ఫాలోయింగ్ దక్కించుకుంది. ఇక పోతే కాజల్ కేవలం హీరోయిన్ పాత్రలు మాత్రమే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూడా చేసింది. అయితే తాజాగా ఈ అమ్మడు, నాగార్జునకు సంబంధించిన ఆసక్ఇకర వార్త ఒకటి వైరల్ అవుతుంది..టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోలలో ఒకరైనా నాగార్జున ఇంకా కాజల్ కాంబోలో ఇప్పటివరకు ఒక్క సినిమా కూడా రాలేదు. కానీ వీరిద్దరి కాంబోలో రెండు సినిమాలు మిస్ అయినట్లు– తెలుస్తోంది. నాగార్జున నటించిన 'రగడ' అనే మూవీ చూసే ఉంటారు. ఇందులో అనుష్క, ప్రియమణి హీరోయిన్లుగా నటించారు. అయితే మొదట ఈ మూవీలోని ప్రియమణి పాత్రకు కాజల్‌ను అనుకున్నారట. కానీ కొన్ని కారణాల వల్ల ఆమెను కాకుండా ప్రియమణిని తీసుకున్నారట. ఇక నాగార్జున హీరోగా రూపొందిన 'ది ఘోస్ట్' మూవీ లో కూడా మొదట కాజల్‌ను హీరోయిన్ గా అనుకున్నారట. కానీ అది కుదరకపోవడంతో ఆ సినిమాలో సోనాల్ చౌహాన్ ను హీరోయిన్‌గా తీసుకున్నారు. ఇలా రెండు సార్లు నాగార్జున తో నటించే అవకాశాన్ని కాజల్ మిస్ అయినట్లు– తెలుస్తోంది.





# ఎన్టీఆర్ -నీల్ సినిమాలో శ్రద్ధా కపూర్

తెలంగాణ వీణ,సినిమా

పాన్ ఇండియా స్టార్ జూనియర్ ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో చేస్తున్న మూవీ షూటింగ్ వేగంగా జరుగుతోంది. మొన్నటి దాకా కర్ణాటకలో ఓ షెడ్యూల్ కంప్లీట్ చేశారు. ప్రస్తుతం ఎన్టీఆర్ ఫారిన్ టూర్ లో బిజీగా ఉన్నాడు. కాగా ఈ మూవీలో హీరోయిన్ గురించి ఎప్పుడూ ఏదో ఒక న్యూస్ వినిపిస్తూనే ఉంది. ఇప్పటికే రుక్మిణీ వసంత్ నటిస్తుందనే టాక్ ఎక్కువగా వచ్చింది. ఆమె పేరుపై ఇంకా కన్ఫర్మేషన్ రాలేదు. ఈ క్రమంలోనే మరో స్టార్ హీరోయిన్ ను ఇందులోని సెకండ్ హాఫ్ కోసం తీసుకుంటున్నారంట. సెకండ్ హాఫ్ లో కీలక పాత్ర కోసం ఆమెను తీసుకుంటున్నట్టు– తెలుస్తోంది. ఆమె ఎవరో కాదు బాలీవుడ్ బడా హీరోయిన్ శ్రద్ధా కపూర్. ఆమెకు ఇప్పటికే ప్రశాంత్ నీల్ స్టోరీ గురించి చెప్పగా దాదాపు ఓకే చెప్పేసిందంట. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రాబోతున్నట్టు తెలుస్తోంది. శ్రద్ధా కపూర్ కు అటు– బాలీవుడ్ తో పాటు– ఇటు– సౌత్ లో మంచి ఫాలోయింగ్ ఉంది. ఆమెను ఇందులో తీసుకుంటే బిజినెస్ పరంగా కూడా కలిసొచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. శ్రద్ధా కపూర్ మొన్ననే స్త్రీర2 సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఈ పాన్ ఇండియా సినిమాలో ఆమె నటిస్తే మూవీకి మంచి క్రేజ్ పెరుగుతుందని.. హిందీ మార్కెట్ లో ఇది బాగా కలిసి వచ్చే అవకాశాలు ఉన్నట్టు– చెబుతున్నారు.

Published and printed by ulloju Srinivas on behlf of Veena publications printed at telangana Veena plot no.204 Maitri apartments.opp BSNL office ECIL kapra,med responsible for selection of news under the prb act, phone number 040 35668720 rni reg no.teltel/2280 reproduction in whole or in part without written